ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం, ఫిబ్రవరి 16, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## మాకు కొట్లాట కొత్తేం కాదు: కేటీఆర్



హైదరాబాద్, వార్తమిర్రర్: తెలంగాణలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు హాట్ హాట్‌గా సాగుతున్నాయి. పరస్పర ఆరోపణల మొదలు.. అధికార, ప్రతిపక్ష ప్రధాన నేతలు వాడే భాష దాకా.. విమర్శల పర్వం కొనసాగుతోంది. ఈ క్రమంలో బుధవారం నాటి పరిణామాలు మరింత నాటకీయంగా సాగాయి. పదేళ్లపాటు అధికారపక్షంలో ఉన్న బీఆర్ఎస్.. తొలిసారి ప్రతిపక్ష హోదాలో ప్రభుత్వ తీరును నిరసిస్తూ సభ నుంచి వాకౌట్ చేసింది. ఇది ఇక్కడితోనే అయిపోలేదు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడేందుకు యత్నించగా.. సభ జరుగుతుండగా నిబంధనలు అందుకు అనుమతించవంటూ పోలీసులు అడ్డుకున్నారు. దీంతో.. అక్కడే రోడ్డు మీదే బైఠాయించి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. ఈ సందర్భాన్ని ప్రస్తావిస్తూ తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ ఖాతాలో ఓ ట్వీట్ చేశారు.

## కేటీఆర్ అసలు పేరు అజయ్‌రావు: బండి సంజయ్

సిరిసిల్ల వార్తమిర్రర్: తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్‌పై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. కట్టె కాలేవరకు కేసీఆర్ తెలంగాణను దోచుకుంటూనే ఉంటారు. కేటీఆర్ బతుకేంటో నాకు తెలుసు అంటూ ఆసక్తికర కామెంట్స్ చేశారు. కాగా, బండి సంజయ్ సిరిసిల్లలో మీడియాతో మాట్లాడుతూ.. అయోధ్య రామ మందిరాన్ని వ్యతిరేకించిన వాళ్లు, అయోధ్య అక్షింతలపై రాజకీయం చేసే వాళ్లను బహిష్కరించండి అంటూ కామెంట్స్ చేశారు. ఇదే సమయంలో కేసీఆర్, కేటీఆర్‌పై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా బండి సంజయ్.. 'కేటీఆర్ అసలు పేరు అజయ్ రావు.. టిక్కెట్ కోసం ఎన్టీఆర్ వద్దకు పోయి కేటీఆర్ అని పేరు మార్చాడు. కేసీఆర్‌వి ఆలోచనలు అన్నీ కొంప ముంచేవే. కేటీఆర్ బతుకేందో నాకు తెలుసు.. ముడతల చొక్కా, రబ్బర్ చెప్పులేసుకుని తిరిగేటోడు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని వేల కోట్లు సంపాదించారు. తెలంగాణకు కేంద్రం పెద్ద ఎత్తున నిధులిచ్చింది.



## ఇది వాస్తవిక బడ్జెట్

ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం

అందుకే బడ్జెట్ కుదించాల్సి వచ్చింది

ఉద్యోగాల జాతర కొనసాగుతుంది

అసెంబ్లీలో ఆర్థికమంత్రి భట్టి



హైదరాబాద్, వార్తమిర్రర్: సామాజిక సమానత్వం తెచ్చే రీతిలోనే బడ్జెట్ రూపకల్పన చేశామని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క పేర్కొన్నారు. గురువారం శాసనసభలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌పై జరిగిన చర్చకు మంత్రి బదులిస్తూ..అడ్డగోలుగా హామీలిచ్చిన ప్రభుత్వాలు, వాటి అమలుకు ఆదాయం ఎలా సమకూరుతుందో తెలియని స్థితిలో బడ్జెట్ ప్రవేశపెట్టాయని దుయ్యబట్టారు. బడ్జెట్‌లో నిధులు కేటాయించినా, మంజూరులేని పరిస్థితిలో అనేక వర్గాలు ఫలితం పొందలేకపోయారని తెలిపారు. ఇలాంటి పొరపాటుకు తావులేకుండా వాస్తవిక బడ్జెట్ రూపొందించామని చెప్పారు. అందుకే బడ్జెట్‌ను కుదించాల్సి వచ్చిదని వివరించారు. ప్రవేశపెట్టిన రూ.2,75, 891 బడ్జెట్... ఆదాయం, ఖర్చు కు మధ్య మహా అయితే 6% కన్నా తక్కువ ఉండబోదని తెలిపారు. గత పదేళ్ల కాలంలో మొత్తం

(మిగతా 2వ పేజీలో)



20 ఎకరాల్లో నిర్మాణం.. నియోజకవర్గానికి ఒకటి చొప్పున..

నమూనాగా కొడంగల్‌లో ఇంటిగ్రేటెడ్ గురుకులం

3,650 రోజులు అధికారంలో ఉండి నియామక పత్రాలివ్వలేదా?

పదేళ్లలో కేసీఆర్ చేతికి రూ.17.50 లక్షల కోట్లు

గురుకులాల టీచర్ల నియామక పత్రాల పంపిణీలో సీఎం రేవంత్

## రూ.100 కోట్లతో గురుకులం!

హైదరాబాద్, వార్తమిర్రర్ ఫిబ్రవరి 15 : "రాష్ట్రంలో అద్దెభవనాల్లో కొనసా గుతున్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మిస్తాం. అన్ని వసతు లను కల్పిస్తాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థలను కలిపి.. నియోజకవర్గానికి ఒకటిగా ఇంటిగ్రేటెడ్ గురుకులంగా నిర్మిస్తాం. ఒక్కో ఇంటిగ్రేటెడ్ గురుకులాన్ని 20 ఎకరాల్లో.. రూ.100 కోట్లతో ఏర్పాటు చేస్తాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గురుకుల ఉపాధ్యాయులుగా ఎంపికైన అభ్యర్థులకు గురువారం ఆయన ఎల్‌బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియామక పత్రాలను అందజేశారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, సీఎస్ శాంతికుమారి పాల్గొన్న ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఇంటిగ్రేటెడ్ గురుకుల క్యాంప్‌సలలో కలిసి చదువుకుంటే.. వారంతా తాము వేర్వేరు కాదనే వాతావరణంలో.. సోదర భావంతో మెలుగుతారని అభిప్రాయపడ్డారు. అలాంటి సోదర భావంతో రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములవుతారని ఆకాంక్షించారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఇంటిగ్రేటెడ్ గురుకులాల నిర్మాణానికి స్థలాలను అన్వేషించాలని సీఎసను ఆదేశించారు. "విద్యకు పెట్టేది ఖర్చు కాదు. అది భవిష్యత్ నిర్మాణానికి పెట్టుబడి. టీచర్ల నియామకం అంటే.. దేశాన్ని బలోపేతం చేసే క్రతువుకు పెట్టుబడి" అని వ్యాఖ్యానించారు. ఉద్యోగ నియామక పత్రాలు పొందిన వారంతా.. బాధ్యతతో విద్యను బోధించాలని సూచించారు.

### పదేళ్లుగా ఉద్యోగాలివ్వలేదు

"త్వరలోనే 561 గ్రూప్-1 పోస్టులకు పరీక్షలను నిర్వహిస్తాం. ఫలితాలను వెల్లడిస్తాం. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని ఒక్కొక్కటిగా

(మిగతా 2వ పేజీలో)



## రేపు జీఎస్ఎల్‌వీ ఎఫ్-14 ప్రయోగం

సూళ్లూరుపేట(తిరుపతి జిల్లా) వార్తమిర్రర్ : స్థానిక భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) షార్ కేంద్రంలోని రెండో ప్రయోగ వేదిక నుంచి శనివారం సాయంత్రం 5.35 గంటలకు జీఎస్ఎల్‌వీ ఎఫ్-14 రాకెట్‌ను ప్రయోగించనున్నారు. షార్‌లోని బ్రహ్మప్రకాష్ హాలులో గురువారం మిషన్ రెడీనెస్ రివ్యూ (ఎంఆర్ఆర్) సమావేశం నిర్వహించిన తర్వాత ప్రయోగ పనులను లాంచ్ ఆథరైజేషన్ బోర్డు (ల్యా బ్) వారికి అప్పగించారు. అనంతరం లాంచ్ ఆథరైజేషన్ బోర్డు చైర్మన్ ఆర్ముగం రాజ రాజన్ ఆధ్వర్యంలో మరోసారి ల్యాబ్ సమావేశం నిర్వహించారు.శుక్రవా రం మధ్యాహ్నం 2.05 గంటల నుంచి 27.30 గంటల కౌంట్‌డౌన్ అనంతరం జీఎస్ఎల్‌వీ ఎఫ్-14 రాకెట్‌ను ప్రయోగిస్తారు. మొత్తం 2,272 కిలోలు బరువు కలిగిన ఇన్‌శాట్-3డీఎస్ ఉపగ్రహాన్ని భూమికి 36 వేల కిలోమీటర్ల ఎత్తులోని భూస్థిర కక్ష్యలో ప్రవేశపెట్టేలా ఇస్రో శాస్త్రవేత్తలు ఈ ప్రయోగాన్ని డిజైన్ చేశారు. ఇది షార్ కేంద్రం నుంచి 92వ ప్రయోగం కాగా, జీఎస్ఎల్‌వీ సిరీస్‌లో 16వ ప్రయోగం పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో క్రయోజనిక్ ఇంజిన్లు తయారు చేసుకుని చేస్తున్న 10వ ప్రయోగం కావడం విశేషం.



## మంచి చేస్తే ఉత్తరాంధ్రవారు ప్రాణాలిస్తారు...

చెడు చేస్తే పాతరేసే శక్తీ ఉంది: నారా లోకేశ్

2లో

## పని చేయలేని వాళ్లు తప్పుకోండి

వచ్చే ఎన్నికల్లో ఎక్కువ ఎంపీ సీట్లు గెలవాలి

విజయ సంకల్ప రథయాత్రల సక్సెస్ ద్వారానే ఇది సాధ్యం

ఈ యాత్రల్లో చురుగ్గా పనిచేయలేని వాళ్లు వైదొలిగితే మంచిది

బీజేపీ శ్రేణులతో కిషన్ రెడ్డి



హైదరాబాద్, వార్తమిర్రర్ ఫిబ్రవరి 15 : రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాల్లో ఈ నెల 20వ తేదీ నుంచి నిర్వహిస్తున్న విజయసంకల్పరథ యాత్రల విజయవంతం ద్వారా పార్టీ అత్యధిక సీట్లను గెలుచుకునే అవకాశముందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలోని మెజారిటీ లోక్‌సభ సీట్లలో పార్టీ గెలవాలంటే నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. గురువారం రాష్ట్రపార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో విజయసంకల్పయాత్రలో పాల్గొనబోయే సభ్యులను ఉద్దేశించి కిషన్‌రెడ్డి మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో... ఈ యాత్ర ప్రాధాన్యతను గుర్తించి అందరూ కష్టపడి పనిచేయాలని లేని పక్షంలో పార్టీకి నష్టం జరిగే అవకాశాలున్నాయని హెచ్చరించారు. ఈ యాత్రల్లో చురుగ్గా పనిచేయలేమని భావించే వారు తమ బాధ్యతల నుంచి తప్పుకోవాలని సూచించారు. పార్టీ లక్ష్యాలకు అనుగుణంగా, జాతీయ నాయకత్వం ఆదేశాలను తు.చ. తప్పకుండా అమలు చేస్తూ పనిచేయాలనుకునే వారే బాధ్యతలు, పదవుల్లో కొనసాగాలని స్పష్టం చేశారు.

### చాయ్ టిఫిన్ పేరిట నేతలతో కిషన్ భేటీ

గురువారం ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావు, బీజేఎల్పీనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, రామారావు పటేల్, పాల్వాయి హరీశ్‌రావు, ఆదిలాబాద్ జిల్లా పార్టీ నేతలతో కిషన్‌రెడ్డి సమావేశమయ్యారు.

# ఓ మాజీ ప్రజా ప్రతినిధి నిర్వాకం.. గ్రామ సెక్రెటరీ సంతకం ఫోర్జరీ

## పోలీసులకు ఫిర్యాదు చేసిన సెక్రటరీ.. రేపో మాపో ఎఫ్ఐఆర్ నమోదు

సంస్థాన్ నారాయణపురం, వార్త మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ సెక్రటరీ సంతకం ఫోర్జరీ విషయం ప్రస్తుతం వివాదాస్పదమవుతుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే, నారాయణపురం గ్రామానికి చెందిన ఒక కుటుంబానికి సంబంధించిన వ్యక్తి పేరు మీద గ్రామపంచాయతీ లెటర్ హెడ్ పై గ్రామపంచాయతీ కార్యదర్శి ఆ ఇంటికి సంబంధించిన పూర్తి వివరాలను రాసి ధృవీకరించి ఇచ్చినట్టు, సెక్రటరీ సంతకాలను ఫోర్జరీ చేసి ఇచ్చారు. ఇంటిని రిజిస్ట్రేషన్ చేసుకునే క్రమంలో, సబ్ రిజిస్ట్రార్, ధ్రువీకరణ పత్రంలో పంచాయతీ కార్యదర్శి సంతకం రెండుచోట్ల వేరువేరుగా ఉండడం గమనించి వెంటనే రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిలిపివేశారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిలిపివేయడమే కాకుండా, సంస్థాన్ నారాయణపురం గ్రామ పంచాయతీ కార్యదర్శికి సమాచారం ఇచ్చినట్టు తెలిసింది . ఇదే విషయమై పంచాయతీ సెక్రెటరీనీ వార్త మిర్రర్ దినపత్రిక వివరణ కోరగా.. తన సంతకం ఫోర్జరీ చేసిన మాట వాస్తవమేనని తన సంతకం ఫోర్జరీ జరిగిందనే విషయం తెలిసిన వెంటనే పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు కూడా చేశానన్నారు. ఉన్నతాధికారులకు కూడా ఈ విషయాన్ని తెలియపరిచినట్లు చెప్పారు. అసలు గ్రామపంచాయతీ సంబంధించిన లెటర్ హెడ్ ఎవరి సహాయంతో బయటకు పోతున్నాయి. దొంగ స్టాంపులు సృష్టించి ఇలా ఫోర్జరీ సంతకాలతో ఇలా ఎన్ని ఇండ్లను ఇండ్ల స్థలాలను రిజిస్ట్రేషన్ చేశారోనని గ్రామ ప్రజల్లో తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతుంది. గ్రామపంచాయతీ కార్యాలయం నుండి సహకారం లేకుండా ఇవన్నీ చేయడం ఎలా సాధ్యమని వారు ప్రశ్నిస్తున్నారు . అసలు దీని వెనుకున్నది ఎవరు ? ఇలాంటి ధ్రువీకరణ పత్రాలను ఎన్ని సృష్టించి ఎన్ని రిజిస్ట్రేషన్లు చేశారన్న దానిపై పోలీసుల సమగ్ర విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు.


తేది: 20/12/2017

ధ్రువీకరణ

ఇందుమూలంగా ధ్రువీకరించినది ఏమనగా! శ్రీ ఎప్పూరి శివయ్య తండ్రి బాలయ్య, గ్రామ నారాయణపురం, మం నారాయణపురం, జిల్లా యదాద్రి భువనగిరి వాస్తవ్యులు. ఇంటి నెం: 13-33 గల దానిలో 52x16 వైశాల్యంతో మొత్తం 92.44 చ.గజాల గల శిధిలవాస్తులో ఉన్న ఇల్లు కలదు. గ్రామ పంచాయతి రిజిష్ రికార్డ్ నందు వీరి పేరున కలదు. ఈ ఇల్లు గ్రామ కంఠం పరిధిలో కలదు. ఇది ఎలాంటి ప్రభుత్వ భూమి కాదు.

ఇది వాస్తవము కావున ధ్రువీకరించనైనది.

Panchayath Secretary
G.P. NARAYANAPUR
గ్రామ పంచాయతి నారాయణపురం
జిల్లా యాదాద్రి భువనగిరి

Panchayath Secretary G.P. NARAYANAPUR

W S N E

50 f




## అంగన్వాడి కేంద్రాలలో కొనసాగుతున్న అక్షరాభ్యాసం, అన్నప్రాసన, సీమంతాలు

చింతపల్లి, వార్తమిర్రర్ ఫిబ్రవరి 15 : మహిళా, శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సిడిపిఓ లావణ్య కుమారి ఆదేశాల మేరకు పోషణ అభియాన్ లో భాగంగా చింతపల్లి మండలంలో ముమ్మరంగా కొనసాగుతున్న అక్షరాభ్యాసం, అన్నప్రాసన, మహిళలకు సీమంతాలు. పోలేపల్లి రాంనగర్ అంగన్వాడి 2 సెంటర్లో సూపర్వైజర్ జ్ఞానేశ్వరి, టీచర్ పద్మ,ఆయా పార్వతమ్మ ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా చింతపల్లి అంగన్వాడి 5 వ సెంటర్లో అంగన్వాడీ టీచర్ పద్మావతి, ఆయా హసీనా ఆధ్వర్యంలో సీమంతాలు నిర్వహించడం జరిగింది. అనంతరం చాకలిశేరిపల్లి అంగన్వాడి సెంటర్లో అంగన్వాడీ టీచర్ షమీం బేగం ఆయా యాదమ్మ ఆధ్వర్యంలో అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గర్భిణీ స్త్రీలకు వైద్యసలహాలు, పౌష్టికాహారం గురించి తగు జాగ్రత్తలు వివరించారు.



## బీజేపీ కొత్త వ్యూహం.. వారికి రాజ్యసభకు అవకాశం లేదు!

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అధిక స్థానాల గెలుపే లక్ష్యంగా, పార్టీలో కీలకమైన నేతలకు లోక్సభలో ప్రాధాన్యం కల్పించాలని బీజేపీ కొత్త వ్యూహాలు రచిస్తోంది. తాజాగా రాజ్యసభ ఎన్నికల అభ్యర్థుల ఎంపికలో బీజేపీ అధిష్టానం కీలకమైన మార్పులు చేస్తోంది. ఇప్పటి వరకు కేవలం ఇద్దరు కేంద్ర మంత్రులకు మాత్రమే తిరిగి రాజ్యసభ అభ్యర్థిగా అవకాశం కల్పించటం గమనార్హం. వచ్చే ఏప్రిల్ నెలలో పెద్దల సభలో బీజేపీ చెందిన 28 మంది సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. రాజ్యసభ సభ్యులుగా ఉన్న... ఏడుగురు కేంద్ర మంత్రులకు బీజేపీ తిరిగి రాజ్యసభకు అవకాశం ఇవ్వదని పలు నివేదికలు పేర్కొంటున్నాయి. అయితే వారిని వచ్చే పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల బరిలో దించాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. వారిలో ఆరోగ్య మంత్రి మన్సుఖ్ మాండవియా (గుజరాత్), విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ (మధ్యప్రదేశ్), ఐటి మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ (కర్ణాటక). పర్యావరణ మంత్రి భూపేందర్ యాదవ్ (రాజస్థాన్), మత్స్య మంత్రి పర్షోత్తమ్ రూపాలా (గుజరాత్), మైక్రో, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రి నారాయణ్ రాణే(మహారాష్ట్ర), విదేశి వ్యవహారాల శాఖ మంత్రి వి. మురళీధరన్ (మహారాష్ట్ర)లు ఉన్నారు. అయా రాష్ట్రాల్లో లోక్ సభ ఎన్నికల్లో ఏడుగురు మంత్రులకు బీజేపీ అవకాశం కల్పించనున్నట్లు సమాచారం. మంత్రి ధర్మేంద్ర ప్రధాన్కు తన సొంతం రాష్ట్రం అయిన ఒడిశాలోని (సంబల్పూర్ లేదా ధేక్నాల్) సెగ్మెంట్ల నుంచి లోక్సభకు పోటీకి నిలపనున్నట్లు సమాచారం. మంత్రి భూపేందర్ యాదవ్ను రాజస్థాన్లోని (అల్వార్ లేదా మహేంద్రగఢ్) నియోజకవర్గం, మంత్రి చంద్రశేఖర్ను బెంగళూరులోని మూడు నియోజకవర్గాలు (సెంట్రల్, నార్త్, సౌత్)లో ఏదో ఒక స్థానంలో బరిలో దించనుంది. మంత్రి మాండవియాను గుజరాత్లోని (భావ్నగర్ లేదా సూరత్), మంత్రి రూపాలా రాజ్కోట్ నుంచి బీజేపీ పోటీలో నిలపనుంది. మంత్రి మురళీధరన్కు తన సొంత రాష్ట్రం కేరళ నుండి పోటీ చేసే అవకాశం కల్పించనున్నట్లు తెలుస్తోంది. అయితే.. ఇక్కడ బీజేపీకి ఉనికి లేనప్పటికీ ఈసారి గెలుపే లక్ష్యంగా మురళీధరన్ను అక్కడ నిలబెడుతుందని సమాచారం. రెండు దఫాల్లో రాజ్యసభ అభ్యర్థుల జాబితా విడుదల చేసిన బీజేపీ.. ఇప్పటి వరకు కేవలం ఇద్దరు కేంద్ర మంత్రుకే తిరగి అవకాశం కల్పించింది. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ (ఒడిశా), ఫిషరీస్ మంత్రి ఎల్ మురుగన్ (మధ్యప్రదేశ్)లకు బీజేపీ రాజ్యసభ అభ్యర్థులుగా ఎంపిక చేసింది. రాజ్యసభలో బీజేపీకి చెందిన 28 మంది సభ్యులు పదవీ విరమణ చేయనుండగా.. ఇప్పటివరకు అయితే కేవలం నలుగురు సభ్యులను మాత్రమే తిరిగి ఎంపిక చేయటం గమనార్హం?. బీజేపీ పెద్దల సభకు కొత్తవారికి అవకాశం కల్పించటంలో అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. అందులో భాగంగానే ఈ ఏడుగురు మంత్రులను కూడా రాజ్యసభకు కాకుండా పార్లమెంట్ ఎన్నికల బరి దించనున్నట్లు తెలుస్తోంది.



## మీ నమ్మకాన్ని పొందటం నాకు గర్వకారణం

### రాయ్బరేలీ ఓటర్లకు సోనియా భావోద్వేగ లేఖ

న్యూఢిల్లీ: దశాబ్దాలుగా రాయ్బరేలీ నియోజకవర్గం నుంచి విజయం సాధిస్తూ ప్రస్తుతం వయోభారం కారణంగా ప్రజాసభను వదిలి ఎగువ సభకు తన రాజకీయ పథాన్ని మార్చుకుంటున్న కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ తన నియోజకవర్గ ఓటర్లకు భావోద్వేగంతో ఒక లేఖ రాశారు. " నేనిప్పుడు ఈ స్థాయిలో ఉన్ననంటే దానికి మీరే కారణమని గర్వంగా చెబుతా. మీ వల్లే, మీరు నాపై ఉంచిన నమ్మకం వల్లే నా శక్తిమేరకు మీకు సేవచేయగలిగాను. అనారోగ్యం, వయోభారం సమస్యల కారణంగా ఇక మీదట లోక్సభ ఎన్నికల్లో పోటీచేయదల్చుకోలేదు. ఈ నిర్ణయం తర్వాత ప్రత్యక్షంగా మీకు సేవచేసే అవకాశం నాకు లేదని తెలుసు. కానీ నా మనసు నిండా మీరే ఉన్నారు. గతంలోలాగే ఇక మీదట కూడా మీరు నాకు, నా కుటుంబానికి అండగా నిలబడతారని తెలుసు" అని హిందీలో సోనియా ఓటర్లకు ఒక సందేశం పంపారు. " మీరు లేకుండా ఢిల్లీలో నా కుటుంబం సంపూర్ణం కాదు. రాయ్బరేలీకి వచ్చి మిమ్మల్ని కలిసినప్పుడే మొత్తం కుటుంబం అనే భావన కలుగుతోంది. మీ బంధం దశాబ్దాలనాటిది. నా అత్తగారి నుంచే నేనీ బంధాన్ని వారసత్వంగా పొందా. రాయ్బరేలీతో నా కుటుంబ బంధం బలంగా పెనవేసుకుంది. నా మామగారు ఫిరోజ్ గాంధీ స్వాతంత్ర్య సిద్ధించాక తొలి సార్వత్రిక ఎన్నికల్లో ఇదే రాయ్బరేలీ నుంచి లోక్సభలో అడుగుపెట్టారు. ఆ తర్వాత ఇందిరా గాంధీని ఆశీర్వదించి లోక్సభకు పంపారు. జీవితంలో ఎన్ని ఎత్తుపల్లాలు ఎదురైనా తోడుగా నిలిచి బంధాన్ని మరింత పటిష్టం చేశారు. అత్తను కోల్పోయినప్పుడు, భర్తను కోల్పోయినప్పుడూ మీ చెంతకొచ్చిన నన్ను ఆదరించి అక్కున చేర్చుకున్నారు. ఇంతటి మద్దతు, ప్రోత్సాహాన్ని జీవితంలో మరువను. గత రెండు లోక్సభ ఎన్నికల్లో గడ్డుపరిస్థితులు ఎదురైనా మీరు నావెంటే నడిచారు. నా కంటే పెద్దవారికి ధన్యవాదాలు, యువతకు ప్రేమాశీస్సులు. త్వరలోనే మిమ్మల్ని కలుస్తా' అని సోనియా తన సందేశం పంపారు. రాజస్తాన్ నుంచి రాజ్యసభకు నామినేషన్ దాఖలుచేసిన మరుసటి రోజు సోనియా తన నియోజకవర్గ ప్రజలను గుర్తుచేసుకుంటూ లేఖ రాయడం గమనార్హం. సోనియా కుమార్తె ప్రియాంక గాంధీ ఈసారి రాయ్బరేలీ నుంచి సార్వత్రిక సమరంలో నిలబడతారని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ నడుస్తోంది.



## బాధ్యతలు చేపట్టిన నూతన కమిషనర్

మందమర్రి ఫిబ్రవరి 15: వార్త మిర్రర్ ప్రతినిధి : పట్టణ మున్సిపల్ కమిషనర్గా ఏ వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు చేపట్టారు.ఇది వరకు ఇక్కడ కమిషనర్ గా విధులు నిర్వహించిన గద్దె రాజు రామగుండం మున్సిపాలిటీ కి బదిలీ కాగా సిద్దిపేట కమిస్సినర్ గా విధులు నిర్వహించిన వెంకటేశ్వర్లు బదిలీ పై పట్టణానికి వచ్చారు.కాగా నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లు ను మున్సిపల్ అధికారులు,సిబ్బంది అభినందనలు తెలిపారు.

## పదేండ్ల బిఆర్ఎస్ పరిపాలనలో మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి శూన్యం

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్




యాదాద్రి వార్తా మిర్రర్ ప్రతినిధి : పదేండ్ల పాలనలో మునుగోడు నియోజకవర్గానికి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని మునుగోడు నియోజకవర్గ అభివృద్ధిలో వెనుకబడిపోయిందని "వార్త మిర్రర్ "జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ ఇంటర్వ్యూలో తెలిపారు ,వట్టికోటి శేఖర్, మిషన్ భగీరథ పనులు నియోజకవర్గంలో అసంపూర్తిగా నిలిచిపోయాయని అన్నారు, గ్రామాలలో మంచినీటి వసతి, సాగునీటి వసతి, కల్పిస్తామని ఎన్నో హామీలు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నియోజకవర్గానికి చేసింది శూన్యమని అన్నారు, "మన ఊరు" మనబడి "కార్యక్రమం ఏర్పాటు చేసి వేలకోట్ల ,ప్రజాధనాన్ని ఖర్చు చేసి, ప్రభుత్వ పాఠశాలలో, కనీస మౌలిక వసతులు కూడా కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు , కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలతో ప్రజలకు సేవ చేయాలని ,కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వస్తే ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆరోపాలను చేయడం సిగ్గుచేటని అన్నారు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొట్టికోటి శేఖర్

## తాండూరు డిఎస్పీగా కొత్త బాలకృష్ణారెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సన్మానించిన బాల్యమిత్రులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 15 : యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి,బీమిడి తిర్మల్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్ బిజెపి ఇంచార్జీ తుమ్మల మురళీదర్ రెడ్డి, తదితరులు తమ బాల్యమిత్రులు కొత్త బాలకృష్ణారెడ్డి తాండూరు డిఎస్పీ గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారిని బేగంపేట మెట్రోస్టేషన్ లో కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ తన మిత్రుడు ఇంకా పదోన్నతులు పొందుతూ పై స్థాయి ఎదగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.





## లాలాపేట్ ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో సమస్యలపై జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ శ్రేణులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 15.. తార్నాక డివిజన్ లాలాపేట్ లోని ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో నెలకొన్న సమస్యలపై సికింద్రాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా స్టేడియంలో ఓపెన్ జిమ్ పరికరాలు పనిచేయడం లేదని, వాష్ రూమ్ లల్లో నీరు రావడంలేదని, టాయిలెట్స్ లలో మరమ్మతులు చేపట్టాలని అదేవిధంగా బీటలు వాడిన గోడలకు మరమ్మతులు చేర్పించాలని వినతిపత్రంలో నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నూతన్ క్రాంతి న్యాయవాది,బండి అభిషేక్ సీతాఫల్మండి డివిజన్ అధ్యక్షుడు,ఎం రవి మెట్టుగూడ డివిజన్ అధ్యక్షులు, ఈఎస్ రవి తార్నాక డివిజన్ ఉపాధ్యక్షుడు పాల్గొన్నారు.



## పట్నం ఆర్టిసి డిపోలో ప్రగతిరథచక్ర పురస్కారాల కార్యక్రమం

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిది ఫిబ్రవరి 15 : 15 తేదీ గురువారం రోజు ఇబ్రహీంపట్నం డిపోలో జనవరి మాసం ప్రగతి రథచక్ర పురస్కారాల కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ ఆర్ ఎం జి.జగన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ ఎక్కువ ఈ పీకే తెచ్చిన కండక్టర్లను ఎక్కువ కే ఎమ్ పిఎల్ తెచ్చిన డ్రైవర్లను, అవార్డు గ్రహీతలను అభినందించారు. మిగతా ఉద్యోగులు వీరిని ఆదర్శంగా తీసుకోవాల్సిందిగా కోరారు. అదేవిధంగా 19వ తేదీ నుండి మేడారం జాతర స్పెషల్ ఆపరేషన్ ను విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. తదుపరి మేడారం వెళ్లే బస్సుల కండిషన్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ బి. వెంకట్ నర్సప్ప ఏ ఎం (టి) జి. సరస్వతి, ఏఈఎం ఎం. సత్తయ్య, సూపర్వైజర్లు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## మహబూబ్నగర్ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన రజక నాయకులు

### అన్ని పార్టీలు పాలమూర్ లోక్సభ సీటు

### బీసీలకే కేటాయించాలని డిమాండ్ చేసిన బీసీ సంఘాలు

మహబూబ్నగర్,వార్త మిర్రర్ :మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ఎన్జీవో భవనంలో బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు మోడాల శ్రీనివాస్ సాగర్ అధ్యక్షతన బీసీల రాజకీయ ప్రాధాన్యతపై రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినసందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సంగెం సూర్యారావు ( బీసీ టైమ్స్ )విశిష్ట అతిథిగా నేషనల్ ధోభీ రిజర్వేషన్ సంఘ్ జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక,ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతూరి శివన్న ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ 52 శాతం ఉన్న బీసీలకు ఏబీసీడీ వర్గీకరణ ప్రకారం లోక్ సభ సీట్లు కేటాయించాలని ,బీసీల కులగణన చేయాలని మా ఓట్లు ఎన్నో మా సీట్లు అన్ని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 8 సీట్లు కేటాయించాలని అందులో భాగంగానే మహబూబ్నగర్ పార్లమెంట్ ఏర్పాటు 1952 నాటినుంచి మూడు సార్లు టికెట్ కేటాయిస్తే బీసీని గెలిపించుకున్నాం.ఈసారి కూడా బీసీలకు కేటాయిస్తే బీసీని గెలిపించుకుంటామని లేని పక్షంలో స్వతంత్ర అభ్యర్థిని బరిలో ఉంచి మా బీసీల సత్తా ఏంటో చూపిస్తామని అన్నారు.రౌండ్ టేబుల్ సమావేశానికి వివిధ బీసీ కులసంఘాల నాయకులు రాజకీయ నాయకులు లాయర్లు మేధావులు మహిళలు బీసీ విలేకరులు పాల్గొన్నారు.



## పుట్టపాక లో ప్రారంభమైన శ్రీ మార్కండేశ్వర జాతర

సంస్థాన్ నారాయణపూర్ ఫిబ్రవరి 15, వార్త మిర్రర్: నారాయణపూర్ మండల పుట్టపాక లో శ్రీ మార్కండేశ్వర జాతర బుధవారం ఉదయం 6 గంటలకు ధ్వజారోహణంతో ఘనంగా ప్రారంభమైనది.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ,సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 14, బుధవారం నుండి 17, శనివారం వరకు శ్రీ మార్కండేశ్వరస్వామి జాతర ను ఘనంగా నిర్వహిస్తున్నామని ప్రతిరోజు యజ్ఞంలు అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదము వినియోగం ఉంటాయని శ్రీ మార్కండేశ్వర దేవాలయ కమిటీ పేర్కొన్నది.ఈ కళ్యాణానికి గ్రామ ప్రజలు భక్తులు సకుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ భావనారుషి భద్రావతి దేవిగారాల కళ్యాణము ను కన్నులార తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని శ్రీ మార్కండేశ్వర దేవాలయ కమిటీ గ్రామ ప్రజలను కోరారు.

## నేటి దేశవ్యాప్త సమ్మె, జయప్రదం చేయగలరు



వార్త మిర్రర్ రాయికల్/సారంగాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 15 ఫిబ్రవరి 16 న జరిగే దేశవ్యాప్త సమ్మె సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులు మన సమస్యలు మల్టీ పర్పస్, వర్కర్స్ రద్దు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వం వేతనాలు పెంచాలని కోరుతూ ఈ నూతన కాంగ్రెస్ ప్రభుత్వము పెట్టిన మ్యాన్ పేస్టు లో పెట్టుకున్నట్లు గ్రామ పంచాయతీ కార్మికులను ఆదుకోవాలని, ఈ సమస్యల పై ఈ ఒక రోజు సమ్మె సందర్భంగా ప్రభుత్వం దృష్టికి పోతుంది కావున జిల్లాలోని అందరూ గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొని ఎక్కడి మండల కార్మికులు అక్కడ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయము నందు సమ్మె చేసి జయప్రదం చేయాలని కోరుతూ న్నాము, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జగిత్యాల జిల్లా కమిటీ జిల్లా కార్యదర్శి పులి మల్లేశం ఒక ప్రకటనలో కోరారు.పారిశుధ్య వారోత్సవాల సందర్భంగా సిబ్బందికి వస్తువులు ,వేతనాలు ఇవ్వాలిగత ప్రభుత్వం ఉన్నప్పటి నుండి. నేటివరకు గత మూడు నుండి ఐదు నెలల పై వేతనాలు పెండింగులో ఉన్నవి మరియు కొన్ని గ్రామ పంచాయతీలో వేతానాలకై చెక్కులు కొట్టిన ఇప్పటి వరకు కొన్ని గ్రామ పంచాయతీ లో వేతనాలు కొట్టాని వి ఉన్నవి చివరికి సర్పంచుల దుపదవీకాలం ముగియడంతో, ప్రభుత్వం గౌరవ ప్రత్యేక అధికారులను నియమించింది కావునే మూడురోజుల కాలములో ప్రభుత్వం రాష్ట్రములోని అన్ని జిల్లాల ( యంపి, డీ,ఓ, ) లను బదిలీ చేయటం జరిగింది. కావున ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రత్యేక అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు, జాయింట్, చెక్ పవర్ ఇవ్వకపోతే వెంటనే ఛెక్ పవర్ ఇచ్చి వేతనాలు జమచేయాలని ప్రభుత్వానికి మా మనవి. " పారిశుధ్య వారోత్సవాల సందర్భంగా సిబ్బందికి బట్టలు, సబ్బులు, బెల్లం, నూనెలు ,చెప్పులు అందించ గలరని జిల్లాలోని అన్ని గ్రామ పంచాయితీ ల గౌరవ ప్రత్యేక అధికారులను, పంచాయతీ కార్యదర్శులు అందించగలరని ఆశిస్తూ ఉన్నాము అని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జగిత్యాల జిల్లా కమిటీ జిల్లా %ం% రాష్ట్ర కార్యదర్శి పులి మల్లేశం తెలిపారు.



## మణుగూరు మున్సిపాలిటీని పంచాయతీలుగా మార్చండి

### - పనులు లేక పస్తులుంటున్న పేదలకు దారి చూపండి

### - జీరో అవర్లో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 15,పినపాక వార్త మిర్రర్పినపాక నియోజకవర్గం పూర్తి ఏజన్సీ ప్రాంతం కావడంతో మణుగూరు మున్సిపాలిటీలో ఎన్నికలు లేక పాలన, అభివృద్ధి అస్తవ్యస్థంగా మారి విలీనం అయిన గ్రామాల రైతులకు వ్యవసాయ కూలీలు జీవనోపాధి కోల్పోతున్న నేపథ్యంలో మున్సిపాలిటీని పంచాయతీలుగా మార్చాలని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు లి అన్నారు. గురువారం అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో జరిగిన జీరో అవర్లో ఆయన మాట్లాడుతూ... 2005కు పూర్వం మణుగూరు మేజర్ గ్రామ పంచాయతీగా ఉన్నదన్నారు. మున్సిపాలిటీగా మారిన అనంతరం కొందరు కోర్టును ఆశ్రయించడంతో ఎన్నికలు జరగక 19 సంవత్సరాలు దాటిందన్నారు. దీంతో పాలన, అభివృద్ధి అస్తవ్యస్థంగా మారి మున్సిపాలిటీలో విలీనం అయిన 13 గ్రామాల పేదలు, ప్రజలు వ్యవసాయ కూలీలు, ఖాళీ సమయాల్లో రైతులకు గ్రామీణ ఉపాధి హామీ పనులు అమలు జరగక జీవనోపాధి లేక పస్తులుంటున్నారన్నారు. అంతేకాకుండా ఇంటి పన్నులు, నీటి సరఫరా పన్నుల భారంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వంలోనూ తాను అప్పటి గవర్నర్ కు



## కోహెడలో అయోధ్య రాములోరి జ్ఞాపిక ఫొటో ఇంటింటికి పంపిణీ

### కార్యక్రమాన్ని ప్రారంభించిన బిజెపి నాయకులు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15హిందువుల ఆరాధ్యదైవం శ్రీరాముని ఆలయ నిర్మాణం అయోధ్యలో పూర్తయి బాల రాముడు కొలువుతీరిన శుభ సందర్భంగా అయోధ్య శ్రీరాములవారి చిత్రపాటాలను కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ సహకారంతో వారి ఆదేశానుసారం ప్రతి ఇంటికి అయోధ్య రాముని జ్ఞాపిక ఫొటో అందజేయాలని పంపించిన పోటోలను గురువారం రోజున కోహెడ మండల కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనిలో ఇంటింటికి అయోధ్య రాములోరి జ్ఞాపిక పోటోలను గ్రామశాఖ అధ్యక్షుడు ముంజ సాగర్ గౌడ్, స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ శ్రీరాముల వారి చిత్రపటాలను కోహెడ బీజేపీ మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం ప్రారంభించడం జరిగింది.అనంతరం మండల అధ్యక్షులు మాట్లాడుతూ 27 గ్రామాలకు గాను గురువారం రోజున 11 గ్రామాలలో పంపిణీ చేశామని మిగితా గ్రామాలకు కూడా రేపు పంపిణి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గుగ్గిళ్ల శ్రీనివాస్,బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రామంచ రాంచంద్రరెడ్డి,బీజేవై ఎం జిల్లా ఉపాధ్యక్షుడు మామిడి కరుణాకర్ గౌడ్,బీజేపీ మండల కార్యదర్శి పెర్యాల సాగర్ రావు,బీజేపీ దళితమోర్చా మండల ప్రధానకార్యదర్శి తలారి సుధాకర్,బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు బండ సుమన్ యాదవ్,బీజేపీ నాయకులు ఎడ్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.





## ములుగు గట్టమ్మ తల్లి దర్శించుకున్న తెలంగాణ స్టేట్ ఎలక్షన్ కమిషన్ సెక్రటరీ అశోక్ కుమార్

ములుగు, ఫిబ్రవరి, 15, వార్త మిర్రర్

ములుగు జిల్లా గురువారం తెలంగాణ స్టేట్ ఎలక్షన్ సెక్రటరీ అశోక్ కుమార్ ఘట్టమతల్లిని దర్శించుకున్నారు. ములుగు జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) వేణు గోపాల్ ఎలక్షన్ సెక్రటరీ కి స్వాగతం పలికారు. అనంతరం ఘట్టమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకుంటారు.



## ఘనంగా కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం 102వ జయంతి

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 15

స్వాతంత్ర సమరయోధులు, ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు,అఖిల భారత గీత పనివారుల కార్మిక సమాఖ్య నిర్మాత, ప్రజల మనిషి అయిన మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం గౌడ్ 102వ జయంతి సందర్భంగా గురువారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని చెరువు కట్టపై ఆయన చిత్రపటానికి జిల్లా గీత పనివారుల సంఘం ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గీత పనివారుల సంఘం జిల్లా అధ్యక్షులు పి రాములు గౌడ్ హాజరై మాట్లాడుతూ మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ బొమ్మ గాని ధర్మభిక్షం గౌడ్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై తుది శ్వాస వరకు పోరాడిన మహనీయులని కొనియాడారు. ప్రజల అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషిచేసిన మాజీ పార్లమెంట్ సభ్యులు ధర్మబిక్షం గౌడ్ విగ్రహాన్ని నగరంలో ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే గీత పనివారుల కార్మికులకు వృత్తి కోసం ప్రతి గ్రామంలో 5 ఎకరాల భూమిని ఉచితంగా కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. సీనియర్ గౌడ సంఘం నాయకులు శ్రీశైలం గౌడ్ కామ్రేడ్ బొమ్మ గాని ధర్మభిక్షం గౌడ్ విగ్రహం ప్రతిష్టించడానికి సహకరిస్తాననడం అభినందనీయమని సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో కామ్రేడ్ ధర్మ బిక్షం గౌడ్ ఆడిటోరియం నిర్మాణం కోసం రెండు ఎకరాల భూమిని కేటాయించాలని ప్రభుత్వానికి కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న వారిలో గీత పనివారుల సంఘం నాయకులు తాళ్ల మహేష్ గౌడ్, శ్రీశైలం గౌడ్ ,డొంకని యాదయ్య గౌడ్, నిరంజన్ గౌడ్ , గుర్జని యాదయ్య గౌడ్, పల్లె సత్తయ్య గౌడ్, నరసింహ్మా గౌడ్, శంకర్ గౌడ్, రాజు గౌడ్, ఎరుకలి రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి కరాటే పోటీలో ప్రియాంక హైస్కూల్ పథకాల పంట

### బహుమతులు సాధించిన

### ప్రియాంక స్కూలు విద్యార్థులకు ఘన సన్మానం

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 15నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ సరూర్ నగర్ స్టేడియంలో జరిగినటువంటి పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రియాంక స్కూలు విద్యార్థులను వరించాయి. వరుసగా బంగారు, వెండి పథకాలు సాధించిన విద్యార్థులను ప్రియాంక హై స్కూల్ ప్రాధానోపాద్యాయుడు, నీళ్ళ చెన్నయ్య గౌడ్, ఉపాధ్యాయ బృందం తో కలిసి సన్మానించడం జరిగింది. బంగారు పథకాలు సాధించినటివంటి, ప్రణతి, భావన, ధామిని, పర్షిత, లకు సర్టిఫికేట్స్ ను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరాటే గ్రాండ్ మాస్టర్ మంకాల అశోక్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మాస మంజుల భాస్కర్ కూతురు వివాహ వేడుకలలో కంకణాల వెంకట్ రెడ్డి

చింతపల్లి, వార్త మిర్రర్ ఫిబ్రవరి 15చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ జెడ్పిటిసి మాస మంజుల- భాస్కర్ కుమార్తె వివాహానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్ రావు,మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గోపిడి కిష్టారెడ్డి,బిఆర్ఎస్ నాయకులు పూల యాదయ్య, ఉజ్జిని నర్సింహ్మా రావు,మల్లోజు గోపి, జిట్ట జగదీష్,రత్నాల వేణు,తుప్పరి మల్లేష్ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ను జయప్రదం చేయండి"

### ఎస్ఎఫ్ఐ ఆలేరు మండల అధ్యక్ష

### కార్యదర్శులు కందుల నాగరాజ్ కాసుల నరేష్

ఆలేరు వార్త మిర్రర్ ఫిబ్రవరి 15 భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించే జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ను విద్యార్థులు అంతా సద్వినియోగం చేసుకోవాలని, ఎస్ఎఫ్ఐ ఆలేరు మండల అధ్యక్ష కార్యదర్శులు కందుల నాగరాజు, కాసుల నరేష్ అన్నారు. గురువారం రోజున మండలంలోని కొల్లూరు గ్రామంలో జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలు అంటే చాలామంది విద్యార్థులు భయాందోళనలకు గురవుతూ ఉంటారు. వారిలో ఉన్న భయాన్ని పోగొట్టి వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయడం కోసమే, ఎస్ఎఫ్ఐ ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తుందని అన్నారు. ఈ పరీక్షలో విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఫిబ్రవరి 18న ఆలేరులోని వెంకటరమణ కళాశాలలో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్ష సమయం ఉదయం 11 : 30 నుండి 12 : 30 నిమిషాల వరకు ఉంటుందని, అరగంట ముందు పరీక్ష సెంటర్ దగ్గరకి రావాలని, పదవ తరగతికి సంబంధించిన అన్ని సబ్జెక్టుల నుండి ప్రశ్నలు వస్తాయని ప్రతిభ కనబర్చిన వారికి మొదటి,రెండవ,మూడవ బహుమతులు ఉంటాయని, ప్రతిఒక్కరూ విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ టాలెంట్ టెస్ట్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కంతి విక్రమ్ నాయకులు కాముని ప్రణయ్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఇథనాయిల్ పరిశ్రమను వెంటనే రద్దు చేయాలని గ్రామస్తుల అందోళన

### బెజ్జంకి మండల తహసీల్దార్ కి వినతి పాత్రాన్ని అందజేసిన

### నరసింహుల పల్లె గ్రామస్తులు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని నరసింహుల పల్లె గ్రామంలో పడే ఇతనాయిల్ పరిశ్రమను రద్దు చేయాలని బెజ్జంకి మండల నరసింహుల పల్లి గ్రామస్తులు ఆందోళనకు దిగారు.అనంతరం మండల తహసీల్దార్ కి మా గ్రామంలో పడే ఈథానాయిల్ పరిశ్రమ వద్దు ప్యాక్టరీ అనుమతి రద్దు చేయాలని తహసీల్దార్ కి వినతి పాత్రాన్ని అందజేశారు. పోతారం గ్రామ పంచాయతీ పాలక వర్గం గ్రామ సభ నిర్వహించి వారి గ్రామానికి దూరంగా ఉన్న ప్రాతంలో వ్యర్ధపదార్థాల నిల్వల కోసం అనుమతి ఇచ్చారని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.ఎట్టి పరిస్థితుల్లోను ఈ పరిశ్రమలను నిర్మించారాదని,నిర్మాణ పనులను ఆపాలని బెజ్జంకి మండల తహశీల్దార్ ఎర్రోళ్ల శ్యామ్ ని గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ బోగ్ బండారో

దేవరకొండ ఫిబ్రవరి 15 వార్త మిర్రర్ :శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 285 జయంతి సందర్భంగా స్థానిక సేవాలాల్ మహారాజ్ నిర్మాణంలో ఉన్న దేవాలయంలో గురువారం నాడు బంజారా సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా భోగ్ బండారో కార్యక్రమాన్ని నిర్వహించారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఈనెల 15న ప్రారంభమై 22 వరకు జరుగుతాయనీ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు, దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు కేతవత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ ఆర్డిఓ బానోత్ శ్రీరాములు హాజరయ్యారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేతవత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా ఈ నెల 22 వరకు ఈ వేడుకలు నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొంటారని వారు తెలిపారు. సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ్య దైవం అని బంజారా లు నిష్టతో కొలుస్తారని వారు అన్నారు. ముఖ్యంగా బంజారుల కృషి కోసం సంత్ సేవాలాల్ మహారాజ్ చేసిన సేవలు మరువలేను అని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణం దేవరకొండ పట్టణంలో చేపట్టారని దేవాలయ నిర్మాణం పూర్తి కావస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలోదేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు,దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు, ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం అధ్యక్షులు కేతావత్ లక్ష్మణ్ నాయక్, ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ సింగ్ నాయక్, జనరల్ సెక్రెటరీ ధరమ్ సింగ్ నాయక్, గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు నాయక్, నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ చందర్ నాయక్, దేవాలయ జనరల్ సెక్రెటరీ పంతులాల్ నాయక్, ఎంఈఓ మాతృనాయక్, గోప్య నాయక్, స్వామి నాయక్, మకట్ లాల్, ఆర్ .విజయ్, దేవాలయ పూజారి రామ్ కోటి నాయక్ , హరి నాయక్, బోజ్యా నాయక్, మల్లయ్య, వంకునావత్ సుభాష్ నాయక్, రాజు.లక్ష్మణ్ నాయక్, శ్రీను, లక్ష్మణ్ నాయక్, టీచర్ ప్రశాంత్ గణేష్ . రమేష్ .నాగ రాజు.తదితరులు పాల్గొన్నారు..

## దేవరకొండ మున్సిపల్ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన భాస్కర్ రెడ్డి



దేవరకొండ ఫిబ్రవరి 15 వార్త మిర్రర్ :దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని దేవరకొండ మున్సిపాలిటీ కమిషనర్ ఎస్.భాస్కర్ రెడ్డి అన్నారు. దేవరకొండ నూతన మున్సిపాలిటీ కమిషనర్ గా గురువారం నాడు ఎస్.భాస్కర్ రెడ్డి బాధ్యతలను స్వీకరించారు. గతంలో పనిచేసిన వెంకటయ్య బదిలీపై వెళ్లగా, ప్రస్తుతం కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన భాస్కర్ రెడ్డి చౌటుప్పల్ మున్సిపాలిటీలో పనిచేసిన ఆయన బదిలీపై దేవరకొండ మున్సిపాలిటీలో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పరిశుభ్రత పట్టణ సుందరీకరణ కోసం పనిచేస్తానని వారు తెలిపారు. కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన భాస్కర్ రెడ్డికి మున్సిపల్ కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు..




## ఓయూలో ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 15... శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవ వేడుకలు మహాభోగ్ భండారో కార్యక్రమం ఉస్మానియా యూనివర్సిటీలో ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ మంగు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఓయూ లో ఎన్ సీసీ గేట్ నుండి ఆర్ట్స్ కళాశాల వరకు బంజారా నృత్య ప్రదర్శనలతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ సీతారామ్ నాయక్, సింగరేణి సీ అండ్ ఎండి బలరాం నాయక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 వ దశబ్దంలో జరిగిన చరిత్ర కళ్ల ముందు కదలాడుతున్నా ఎందుకో ఈ దేశం లో ఆయన జయంతిని అధికారికంగా నుర్వహించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.సంత్ సేవా లాల్ జయంతిని అప్షనల్ హాలిడే గా కాకుండా సాధారణ సెలవు దినంగా ప్రకటించాలని అన్నారు. అలాగే దేశ వ్యాప్తంగా ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరారు. సంత్ సేవా లాల్ జీవిత చరిత్ర ను ఒక పుస్తక రూపంలో రూపొందించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డి రవీందర్, హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి ,రిజిస్ట్రార్ ప్రో. లక్ష్మీనారాయణ, ప్రో. రెడ్యా నాయక్, ప్రో.రాజేందర్ నాయక్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ రాములు నాయక్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గణేష్, చంద్రు నాయక్, బీసీ సెల్ డైరెక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ గోపాల్ నాయక్, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బాలు నాయక్ ప్రొఫెసర్ సుశీల తదితరులు పాల్గొన్నారు.



## ఎల్వర్తి మాజీ సర్పంచ్ ను సన్మానించిన ఉపాధ్యాయులు

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 15: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్‌పల్లి మండల ఎల్వర్తి గ్రామ మాజీ సర్పంచ్ సత్యనారాయణ ను ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతి ఆధ్వర్యంలో గురువారం శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డా. జయసుధ, గ్రామ సెక్రెటరీ జీవన్, ఉపాధ్యాయులు పద్మ, పద్మజా రెడ్డి ఉన్నారు.



## వైద్యగురువు మనోహర్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 15:-( వార్త మిర్రర్) ఆయుర్వేద వైద్య విధానానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు శ్రీశ్రీశ్రీ స్వామి శివానందపరమహంస సిద్ధాంతి ఆయర్వేద సమ్మేళనం కృషి చేస్తున్నదని వైద్య గురువు మనోహర్ అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామం శుభోదయం ఫంక్షన్ హాలులో జరిగిన తెలంగాణ, ఎపి, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వైద్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పారాంపరిక వైద్యం ఇంటింటికి వైద్యం రావాలని ఆయన కోరారు. మన చుట్టూ ఉన్న మొక్కలు, చెట్లు, వంటింట్లో ఉండే మిరియాలు, శొంఠి రోగ నిరోధక శక్తి, ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయని వాటిని నిర్లక్ష్యం చేస్తున్నామన్నారు. క్యాన్సర్, కాలేయా, గుండె సంబంధించిన రోగాలకు ఆయుర్వేదంలో వైద్యముందని ఆయన అన్నారు. కార్బన్ ఫుడ్ వల్ల క్యాన్సర్ వస్తుందని ఆ ఫుడ్ త్యాజించాలని ఆయన అన్నారు. సహదేవి ఆకులు, అడవి బంతి మొక్కల ఆకులు అన్ని రోగాల నివారిణి అని పేర్కొన్నారు, మూడు రాష్ట్రలకు చెందిన వైద్యులు వారికి తెలిసిన వైద్యం గురించి పరస్పరం చర్చించుకుని విషయ పరిజ్ఞానం పెంచుకునేందుకు సమావేశాలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఆయుర్వేదంలో అంధులకు కంటి చూపు వచ్చేలా చేయగలిగే శక్తి ఉందని, రెండో రోజు శుక్రవారం సమావేశం ముగింపు నాడు సాయంత్రం కంటి చూపు మందు ఉచితంగా వేస్తామని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కర్ణాటకకు చెందిన వైద్యులు జి. రవికుమార్ మాట్లాడుతూ ఆయుర్వదాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. తిరుపతి వైద్యులు కృష్ణంరాజు మాట్లాడుతూ వాత, పితా, కాప వల్లనే అనారోగ్యమని, ఆరోగ్యంగా ఉండాలంటే ఆహరంలో మార్పు రావాలని కార్బన్ ఫుడ్ మానాలన్నారు. అన్ని రోగాలకు ఆయుర్వేదమే పరిష్కారమని అణు ఇంధన శాఖలో రిటైర్డ్ అధికారి ఉప్పల వాసు అన్నారు. సమావేశంలో పండిట్ శ్రీనివాస్, గోదావరిఖని వైద్యులు చిరురాల రవిందర్, కడప చిరాయుష్ ఖాదర్, వాసు, సురేంద్రనాయుడు, సత్యనారాయణ, దుర్గాప్రసాద్, వైస్ ఎంపిపి అమరావతి సైదులు పాల్గొన్నారు.




## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు కృషి చేసిన గొప్ప నాయకుడు ధర్మ బిక్షం

### ఘనంగా కామ్రేడ్ ధర్మ బిక్షం 102 వ జయంతి వేడుకలు

దేవరకొండ ఫిబ్రవరి 15 వార్త మిర్రర్ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,మాజీ ఎంపీ,ఎమ్మెల్యే, ప్రజల మనిషి, అనునిత్యం పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి,గీత కార్మికుల గొంతుకై నినదించిన కామ్రేడ్ దర్మాబిక్షం గారి 102వ జయంతి సందర్భంగా దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్లో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ పల్లా నర్సింహారెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ...ధర్మ బిక్షం చిన్ననాటి నుండి విప్లవ భావజాలం కలిగి ఉండి దేశ స్వాతంత్రతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల మీద పోరాటాలు చేసిన ఘన చరిత్ర ఒకవైపు దున్నేవాడిదే భూమి అని భూమిని పంచిన చరిత్ర దోర నిబాంచన్ అనేదాని నుండి దోరఏందిరో వాడి పీకుడేందిరో అనే ప్రశ్నించే తత్వాన్ని ప్రజలలో చైతన్య పరచడమే కాక తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని ధోరల నుంచి ప్రజలను విముక్తి చేసిన ఘన చరిత్ర ధర్మబిక్షందని అలాగే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు అనేక పాఠశాలలను హాస్టల్స్ ను నెలకొల్పి ఉచిత విద్యను అందించడమే గాక భారతదేశ స్వతంత్రానంతరం రెండు దఫాలు పార్లమెంటు సభ్యునిగా అలాగే శాసనసభ్యులుగా కొనసాగారు గీత పనివారుల సంఘం ఏర్పాటు చేసి దున్నేవానికి భూమి- గీసేవానికే చెట్టులి కావాలని పోరాడి 5 ఏళ్లు జైలు జీవితం గడిపారని కల్లు గీత కార్మికుల యొక్క అభ్యున్నతికి పాటుపడటమేకాక బడుగు బలహీన అట్టడుగు వర్గాలకు ఎనలేని సేవలు చేసి ప్రజల్లో మార్పు తెచ్చిన చరిత్రకారుడు ధర్మ బిక్షం వారి యొక్క త్యాగాలు సేవలు నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారి ఆశయాలను కొనసాగించడానికి నేటి యువత కంకణ బద్దలై ఉండాలని కోరారు.కనీస మద్దతు ధర కి చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ చలో ఢిల్లీకి పిలుపునిచ్చిన రైతులపై ఢిల్లీ శివార్ లోకి రాకుండా పోలీసులు రైతులపై సోనిక్ ఆయుధాలను ప్రయోగించడం సిగ్గుచేటని రైతులపై దాడిని ఖండిస్తున్నామన్నారు ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మె గ్రామీణ సడక్ బంద్ కార్యక్రమంలో రైతులు, కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా,గీతా పనివారాల సంఘం డివిజన్ కార్యదర్శి కుంభం జయరాములు,సిపిఐ మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు,సిపిఐ పట్టణ కార్యదర్శి జులూరి వెంకట్రాములు,గీతా పనివారాల సంఘం,సిపిఐ నాయకులు ఎండి మైనోద్దీన్,బొడ్డు లక్ష్మయ్య,కాటం గోవర్ధన్,పగిళ్ళ బుచ్చయ్య, కిన్నెర బారిములు,పన్నాల శ్రీను, ఏశామోని మల్లేష్,దాసరి రాములు,వి.బక్కయ్య,కావాలి బాల్రాం తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన శంకర్‌పల్లి మాజీ సర్పంచ్ బిసోళ్ళ శ్రీధర్

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 15: (వార్త మిర్రర్ న్యూస్): కాంగ్రెస్ పార్టీతోనే స్వయం పరిపాలన సాధ్యమని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ అన్నారు. గురువారం శంకర్‌పల్లి మాజీ సర్పంచ్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బిసోల్ల శ్రీధర్, సుద్ధగోని శ్రీనివాస్ గౌడ్, ప్రేమ్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. భీమ్ భరత్ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు సత్య నారాయణరెడ్డి, జనార్దన్ రెడ్డి, ప్రకాష్, తౌఫిక్, రవీందర్ రెడ్డి, రాములు, కృష్ణారెడ్డి, రాములు రామచందర్, శ్రీశైలం, రామకృష్ణారెడ్డి, ప్రశాంత్, శ్రీనాథ్, ప్రశాంత్ కుమార్, ప్రవీణ్ కుమార్, నసీరుద్దీన్, మహబూబ్ హుస్సేన్, సర్దాజ్ ఉన్నారు.



## భారత మాజీ ప్రధాని ఆర్థిక సంస్కరణల పితామహుడు పివి నర్సింహా రావుకి భారతరత్న అవార్డు ప్రకటించిన ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ధన్యవాదాలు

### "బిజెపి పార్టీ మోత్కూర్ రూరల్ ఉపాధ్యక్షుడు గుదే మదుసుధన్ యాదవ్"



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 15 :

భారత మాజీ ప్రధాని ఆర్థిక సంస్కరణల పితామహుడు14 భాషలలో మాట్లాడి రాసి చదివే ఏకైక వ్యక్తి తెలంగాణ ముద్దుబిడ్డ పాములపర్తి వెంకట నరసింహారావుకి గురువారం భారత ప్రధాని నరేంద్ర మోడీ పివి నరసింహారావుకి భారతరత్న అవార్డు ప్రకటించినందుకు నరేంద్ర మోడీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నా. తెలంగాణ సమాజం కాంగ్రెస్ పార్టీ పివి నరసింహ రావు విజయాలను ఆర్థిక సంస్కరణను గుర్తించకపోవడం బాధాకరం 10 సంవత్సరాలు యూపీఏ ప్రభుత్వాన్ని ఏలిన పివి నరసింహ రావుకి భారతరత్న ఇవ్వకపోవడం వారిని కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ నేతలు పివి నరసింహ రావు మరణాన్ని అవమానిచిన తీరు యావత్ దేశం బాధపడటం జరిగింది. కానీ నేడు పార్టీలతో సంబంధం లేకుండా నేడు భారతదేశం ప్రపంచంలోనే ఆర్థికంగా ఐదవ స్థానానికి ఎగబాకడానికి ప్రధాన కర్త అయిన మాజీ ప్రధాని పివి నరసింహారావుని నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించి వారి సేవలను గుర్తించి సముచితగా గౌరవించినందుకు భారత ప్రభుత్వానికి ప్రధాని నరేంద్ర మోడీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నా. జై శ్రీరామ్ జై భారత్ భారత్ మాతాకీ జై అంటూ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో బిజెపి పార్టీ మోత్కూర్ రూరల్ ఉపాధ్యక్షులు గుదే మదుసుధన్ యాదవ్ తెలిపారు.



## విద్యార్థులు విద్యతోపాటు ఆత్మరక్షణ కొరకు మెలకువలు తెలుసుకోవాలి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 15 : విద్యార్థులు విద్యతోపాటు ఆత్మ రక్షణ కొరకు మెలకువలు తెలుసుకోవాలని వాటికి కరాటే అవసరం అని ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విక్టరీ షాటోకాన్ కరాటే( %జఱఌషీశీతీఎ ంష్ట్రశీశీఝఱ ఝతీఞవ%)వారి ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మీబాయి ముగింపు ఉత్సవాలు సందర్భంగా (closing ceremony) కార్యక్రమాన్ని నిర్వహించి కరాటే లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, బెల్టులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిఈసిఓ రాధ, నిర్మలజ్యోతి, నోడల్ అధికారి డి స్వామి,కాంప్లెక్స్ హెడ్మాస్టర్ అరవిందరాయుడు, కేజీబీవీ ఆత్మకూరు గుండాల ప్రత్యేక అధికారులు ఎం పద్మ, విజయ, ఎంపిటిసి యాస కవిత, స్థానిక నాయకులు జన్నాయికోడె నగేష్, బీసు చందర్ గౌడ్, యాస లక్ష్మారెడ్డి, గడ్డం దశరథ గౌడ్, పోతగాని మల్లేష్ గౌడ్, గుండెగాని ఐలయ్య, మాధ రవి, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## బంజారా భవన్ లో సంత్ శ్రీ సేవాలాల్ 285 జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 15 : బంజారా సోదరులను కలవడమంటే కాంగ్రెస్ కుటుంబ సభ్యులను కలుసుకున్నంత ఆనందం కలిగింది.1976లో ఇందిరమ్మ బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చారు. రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఉద్యోగాల్లో బంజారాలు కీలక పాత్ర పోషిస్తున్నారు. దామాషా ప్రకారం నిధులు కేటాయించిన ఘనత సోనియాగాంధీ గారిది.దొరల రాజ్యం పోవాలి.. పేదల రాజ్యం రావాలని మీరు నినదించారు. మీ ఆశీర్వాదంతో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది.సేవాలాల్ జయంతిని ఆప్షనల్ హాలిడేగా ప్రభుత్వం నిర్ణయించింది. సేవాలాల్ జయంతి ఉత్సవాలు జరిపేందుకు కోటి కాదు.. మరో కోటి జత చేసి రూ.2కోట్లు విడుదల చేస్తున్నాం.తక్షణమే జీవో మంజూరు చేయాలని అధికారులకు ఆదేశిస్తున్నా.అన్ని తండాల్లో పాఠశాలలు నిర్మించే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది.చదువులను తండాకు తీసుకెళ్లే బాధ్యత మాది.గ్రామ పంచాయతీలుగా మారిన అన్ని తండాలకు బీటీ రోడ్లు వేసే బాధ్యత మా ప్రభుత్వానిది.గ్రామ పంచాయతీలుగా మారిన తండాలకు పంచాయతీ భవనాలు నిర్మిస్తాం.కరెంటు, తాగునీరు ఏ సమస్య ఉన్నా ప్రభుత్వం దృష్టికి తీసురండి.మీ అభివృద్ధి కోసం మా ప్రభుత్వం కృషి చేస్తుంది.అన్ని నియోజకవర్గాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్స్ లో అన్ని వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం.చదువుకున్నప్పుడే సమాజంలో గౌరవం ఉంటుంది. చదువుల బాట పట్టండి. సంత్ సేవాలాల్ మార్గంలో నడవండి.70 రోజుల్లో ఏ ఒక్క రోజు కూడా మేం సెలవు తీసుకోలేదు.ఇది ఎవరికీ కనిపించకుండా దాచుకునే ప్రభుత్వం కాదు. మీ కోసం, మీ అభ్యున్నతి కోసం కష్టపడే ప్రభుత్వం.వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయండి అని వారికి పిలుపునిచ్చారు.



## లింగా బసవ గార్డెన్స్ లో సామాజిక అధికారిత శివిర్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 15 :యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం రాయగిరి లింగా బసవ గార్డెన్స్ లో సామాజిక అధికారిత శివిర్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని వికలాంగులకు మరియు వయోవృద్ధులకు పరికరాలను పంపిణీ చేసిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, భువనగిరి జెడ్పిటిసి బీరు మల్లయ్య , యాదగిరిగుట్ట జడ్పిటిసి తోటకూరి అనూరాధా , భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల , బొమ్మలరామారం ఎంపీపీ చీమ్ముల సుధీర్ రెడ్డి , జిల్లా సంక్షేమ అధికారి మరియు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ పీఏసీఎస్ చైర్మన్ పల్ల ప్రవీణ్ రెడ్డి పై వీగిన అవిశ్వాసం



దేవరకొండ ఫిబ్రవరి 15 వార్త మిర్రర్ : దేవరకొండ పీఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి పై అసమ్మతి డైరెక్టర్లు ఇచ్చిన అవిశ్వాస తీర్మానం మేరకు గురువారం నాడు దేవరకొండ పీఏసీఎస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా సహకార సంఘం అధికారి కిరణ్ హాజరు అయ్యారు.దేవరకొండ పిఏసిఎస్ పరిధిలో మొత్తం 13 మంది డైరెక్టర్లు వున్నారు. వీరిలో చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, వైస్ చైర్మన్ ఉమెందర్ కుమార్ తో పాటు పది మంది బిఆర్ఎస్ పార్టీ మద్దతు దారులు కాగా ముగ్గురు కాంగ్రెస్ పార్టీ తరుపున ఎన్నికయ్యారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరవాత దేవరకొండ పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డిపై అవినీతి ఆరోపణలు చేస్తూ తొమ్మిది మంది డైరెక్టర్లు తమ సంతకాలతో కూడిన అవిశ్వాస తీర్మాన పత్రాన్ని జనవరి 24వ తేదీన డిసిఓకు అందజేశారు. కాగా గురువారం దేవరకొండ పిఏసిఎస్ కార్యాలయంలో డిసిఓ కిరణ్ హాజరు కాగా నిర్దేశించిన సమయం మధ్యాహ్నం ఒకటి గంట వరకు ఏ ఒక్క డైరెక్టర్ కూడా హాజరు కాకపోవడంతో డిసిఓ కిరణ్ అవిశ్వాస తీర్మానం వీగిపోయినట్లు ప్రకటించారు.



## సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 15 : బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకలు యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం చీకటి మామిడి గ్రామంలోని తిరుమలనాథ స్వామి ఆలయ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా చీకటి మామిడి చౌరస్థలో బంజారాలతో కలసి బైక్ ర్యాలీని జెండా ఉపి ప్రారంభించారు.అనంతరం తిరుమలనాథ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆ తర్వాత సేవాలాల్ మహరాజ్ వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్ గారు బంజారాల ఆరాధ్య దైవం అన్నారు. బంజారాలకు హిందూ ధర్మ గొప్పతనాన్ని తెలియజేశారని,గత ప్రభుత్వం బంజారాలు కోరిన సెలవును ప్రకటించలేదని,కానీ ఈ మన ప్రజల ప్రభుత్వం ఫిబ్రవరి 15 ను సేవాలాల్ జయంతిని పురస్కరించుకుని ఆప్షనల్ సెలవు దినాన్ని ప్రకటించడం చాలా సంతోషమన్నారు.మన జిల్లాలో కూడా బంజారా భవనంతో పాటు సేవాలాల్ మందిరాన్ని నిర్మాణమ్ చేయడం కోసం ప్రభుత్వం ఆలోచిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బంజారాలు, ప్రజా ప్రతినిధులునాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపల్ అభివృద్ధికి నిరంతరం పాటుపడతా చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 15: (వార్త మిర్రర్ న్యూస్): మున్సిపల్ అభివృద్ధికి నిరంతరం పాటుపడతాని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్అన్నారు. గురువారం మున్సిపల్ సర్వసభ్య సమావేశం మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. చైర్మన్ మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, పలు కాలనీలలో సిసి రోడ్లు వేయడంతో పాటు ఫతేపూర్ ఫ్లైఓవర్ నుంచి బుల్కాపూర్ వరకు సెంటర్ లాంటిది ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ పరిధిలో అవసరమైన చోట స్మశానవాటికలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మౌలిక సదుపాయాలు కల్పనకు నిరంతరం పాటుపడుతానని అన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, కౌన్సిలర్లు శ్వేత పాండురంగారెడ్డి, రాధా బాలకృష్ణ, చంద్రమౌళి, లక్ష్మమ్మ రామ్ రెడ్డి, అశోక్, గోపాల్, శ్రీనాథ్ గౌడ్, సంధ్యారాణి అశోక్ కుమార్, రాములు, నూర్జహాన్ బేగం, సంతోష్ రాథోడ్, కో ఆప్షన్ సభ్యులు షబానా బేగం, రజనీ శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, మహమూద్ పాల్గొన్నారు. అనంతరం మాజీ మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్ కు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

## ఓయూ ఏసీపీగా జి. జగన్ పదవీభాధ్యతల స్వీకరణ




సికింద్రాబాద్, వార్తా మిర్రర్ ఫిబ్రవరి 15 ... ఉస్మానియా యూనివర్సిటీ డివిజన్ నూతన ఏసీపీగా గ్యార జగన్ గురువారం ఓయూ ఏసీపీ కార్యాలయంలో పదవీబాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలో పోలీసు అధికారుల బదిలీల్లో భాగంగా జగన్ ఓ.యూ ఏసీపిగా బదిలీపై వచ్చారు. అంబర్ పేట్ పీటీసీలో ఏసీపీగా ఉన్న జగన్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ ఒ.యూ ఇన్స్ పెక్టర్ గా పనిచేసి విద్యార్థులు, విద్యార్థినేతలతో ఫ్రెండ్లీగా ఉంటూ మంచి పేరుతెచ్చుకున్నారు. 1995 బ్యాచ్ కు చెందిన జగన్ ఎస్సై గా మొదట అచ్చంపేట, వనపర్తి రూరల్, మాడ్గుల, బాల్ నగర్, పేట్ బషీ రాబాద్ పనిచేశారు. ఒ.యూలో జగన్ ట్రబుల్ షూటర్ గా పేరుతెచ్చుకున్నారు. ఇన్స్ పెక్టర్ గా ఇంటలిజెన్స్, కీసర, బొల్లారం, బేగంపేట్, ఒ.యూలో పనిచేశారు. ఏసీపీగా హెచ్ఎండీఏ, పీటీసీలో పనిచేసి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఏసీపీ జగన్ చేసిన సేవలకు 100 రివార్డులు, పలు అవార్డులు వరించి మంచి అడ్మినిస్ట్రేటర్ గా పేరుతెచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ గజన్ మాట్లాడుతూ ఒ.యూ లో ఇన్స్ పెక్టర్ గా పనిచేసిన అనుభవంతో ఇక్కడ సంపూర్ణ అవగా హణ ఉందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసేలా చూస్తానని ఆయన పేర్కొన్నారు.



## అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్న లాలాపేట్ ఇందిరానగర్ బి కాలనీ బస్తీ వాసులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 15.. లాలాపేట్ ఇందిరానగర్ బి కాలనీలో బస్తికి చెందిన ప్రభుత్వ భూమిలో కొందరు నిర్మాణాన్ని చేపట్టారు. దీంతో స్థానిక బస్తివాసులు స్పందించి జిహెచ్ఎంసి, మారేడ్ పల్లి మండల కార్యాలయం లో ఫిర్యాదు చేశారు. అందుకు స్పందించిన అధికారులు గురువారం నిర్మాణాన్ని కూల్చివేశారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు అధికారుల పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు.



## ఘనంగా సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడకలు

నేరేడుగొమ్ము ఫిబ్రవరి 15 వార్త మిర్రర్ :నేరేడుగొమ్ము మండల కేంద్రంలో తాహ సిల్దార్ కార్యాలయం ఆవరణంలో గిరిజనుల ఆరాద్య దైవం శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి గురువారం నాడు జెడ్పిటిసి కేతావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో ఘనంగా అనంతరం గిరిజన సాంప్రదాయ పద్దతిలో విద్యార్థులతో నాట్య ప్రదర్శనలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈరోజు కార్యక్రమం బంజారులు సేవాలాల్ మహారాజ్ చేసిన గొప్ప కార్యక్రమం బంజార ప్రజల జీవితాలలో వెలుగులు నింపిన ధర్మ గురువు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.మహారాజ్ కోరుకున్నట్లు బంజారా జాతి చెడు అలవాట్లకు లోను కాకుండా ఒక ఉత్తమ మైన జీవితాన్ని అనుభవించాలని మహారాజ్ కోరుకున్న ఆశయాలను నెరవేరుతున్నట్లు బంజారా జాతి సమాజంలో ప్రతి ఒక్కరూ లోచించ లి ఆనాడు బంజారాల్లో ఉన్నట్టు వంటి లోపాలను. జాతి బాగుకోసం సేవాలాల్ మహారాజ్ అనేక కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. దేవరకొండ మోడల్ స్కూల్ సంబంధించిన విద్యార్థులు నాట్య ప్రదర్శన గిరిజన సంప్రదాయాల్లో నిర్వహించారు అనంతరం విద్యార్థులకు నాయకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ లంబాడి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్. బంజారా నాయకులు సోమ్లా నాయక్. వైస్ ఎంపీపీ ఆరె కంటి ముత్యాలమ్మ రాములు. లింగయ్య. రాజు .గణేష్. వికాస్. శంకర్ సంతోష్ .శ్రీను .రెడ్యా లచ్చిరాం .బాలు టోపియా.రమేష్. రామ్ సింగ్. వెంకటయ్య .మల్లేష్. రాజు పాల్గొన్నారు



## పట్నం యూనియన్ బ్యాంక్ లో వినియోగదారుల సమావేశం

### యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ గిరి

లివార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 15 యూనియన్ బ్యాంకు ఇబ్రహీంపట్నంలో ఏర్పడిన తరువాత మొట్ట మొదటి వినియోగదారుల సమావేశం గురువారం ఇబ్రహీంపట్నం యూనియన్ బ్యాంకులో బ్రాంచ్ మేనేజర్ గిరి ఆధ్వర్యంలో నిర్వహించారు.లోన్ తీసుకున్న కస్టమర్స్ పెద్ద ఎత్తున హాజరు కావడం జరిగింది.వినయోగదారులు అడిగిన పలు ప్రశ్నలకు మేనేజర్ క్లుప్తంగా సమాధానమిచ్చారు.ఏ టీ ఎం వాడే విధానం, ముద్ర లోన్, పర్సనల్ లోన్,ఇంటర్నెట్ బ్యాంకింగ్, విశ్వ కర్మ అనే కొత్త పథకం గురించిన వినియోగదారుల సందేహాలకు మేనేజర్ గిరి సమాదానం ఇవ్వడం జరిగింది. మీటింగ్ కి హాజరుఅయిన కస్టమర్లు బ్యాంకు మేనేజర్, బ్యాంక్ సిబ్బంది సేవలను ప్రశంసించారు.పలువురు వినియోగదారులు బ్రాంచ్ మేనేజర్ గిరిని ఘనంగా సన్మానించారు.అనంతరం మొట్ట మొదటి నుండి అనగా ఆంధ్ర బ్యాంకు ఉన్నపటికీ నుండి ఉన్న పాత కస్టమర్ కోరిక మేరకు లయన్ కె.వి రమేష్ రాజు ని సన్మానించారు. అతి తక్కువ సమయం లో ఎక్కువ కస్టమర్ లకు సేవలను అందిచారని మేనేజర్ గిరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ నగేష్, మెడికల్ షాప్ శ్రీను, సి ర్ ఎస్ పంపు సతీష్ రెడ్డి, లిక్కర్ మార్ట్ వైన్స్ లక్ష్మి వైన్స్ వెంకట్ రెడ్డి, ఖానాపూర్ మహేందర్, డ్వాక్రా గ్రూప్ సంఘాలు, పెద్ద లోన్ 3.50 కోట్లు తీసుకున్న రవి రాజా ఇండస్ట్రీస్ వారు బ్యాంకు వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ మార్కెట్లో పడకేసినపారిశుధ్యం పట్టించుకోని అధికారులు మార్కెట్ సిబ్బంది



వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 15యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డులో పారిశుద్ధ్యం పడకేసింది,మార్కెట్ పహరి గోడచుట్టూరుగా వాడిపడేసిన గ్లాసులు చెత్తాచెదారంతో నిండిపోయి వ్యర్థాలను వెదజల్లుతూ వచ్చే పోయే ప్రయాణికులకు తీవ్రమైన దుర్వాసన కలిగిస్తూ చాలా ఇబ్బందులకు గురిచేస్తుంది. సంబంధిత అధికారులు గానీ సిబ్బంది గానీ ఎవరు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ఇకనైనా వెంటనే మార్కెట్ అధికారులు సిబ్బంది స్పందించి ఈ యొక్క వ్యర్థాలను తొలగించి ప్రజలను రోగాల బారి నుండి కాపాడి అనారోగ్యం పాలు కాకుండా చూడాలని కోరుతున్నారు.



## వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో సేవల అందుకున్న బౌద్ధ నగర్ ప్రజలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 15.... వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు బౌద్ధ నగర్ డివిజన్ లో న్యూ అశోక్ నగర్, మరియు భౌద్ధ నగర్ రామాలయం దగ్గర వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో స్థానికులు ఆధార్ కార్డ్ మార్పులు, హెల్త్ సెంటర్, బ్యాంక్ సేవలు, అయుష్మాన్ భారత్ తదితర కేంద్ర ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకున్నారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు హన్మంత్ ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు కన్నాభిరాం, ఓంప్రకాశ్, ఎస్సి మోర్చా జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, శ్రీమతి నాగరాణి, యాదమ్మ, కొమ్మరయ్య, సుబ్బారావు, శ్యామరాజ్, విశ్వనాథ్, అశోక్, రాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండ జిల్లా సాధన కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 27న జరిగే పాదయాత్రను విజయవంతం చేయాలి

ముదిగొండఎల్లేష్ మాదిగ ఎమ్మార్పీ టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి:దేవరకొండ జిల్లా సాధనకోసం పిబ్రవరి 27న ఎమ్మార్పీఎస్ టిఎస్ ఆధ్వర్యంలో డిండి నుండి హైద్రాబాద్ ప్రజాపాలన వరకు జరిగే పాదయాత్రను విజయవంతం చేయాలనీ అన్నారు.ఈ ప్రాంతంలో మధ్యంతరంగా ఆగిపోయిన సాగునిటీ ప్రాజెక్టులు పూర్తి చెయాలని అన్నారు.పాదయాత్ర లో ఎమ్మార్పీఎస్ టీస్ దేవరకొండ నియోజకవర్గం సీనియర్ నేతలు, జిల్లా నాయకులు, నియోజకవర్గం నాయకులు, మండల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎర్ర యాదగిరి, చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు, దేవరకొండ మండల అధ్యక్షులు కొమ్ము ఉదయ్ కుమార్, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు త్తరి గోవర్ధన్, ఎమ్మార్పీఎస్ టిఎస్ నాయకులు మద్దిమడుగు అంజయ్య బిజేపి నేరడుగొమ్ము కార్యదర్శి నాగిళ్ళ అంజి ప్రశాంత్ లింగం , రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



## బెజ్జంకి ఎస్సై కృష్ణా రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన బెజ్జంకి మండల కాంగ్రెస్ నాయకులు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల నూతన ఎస్సైగా జె కృష్ణా రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు.గురువారం రోజున బెజ్జంకి పోలీస్ స్టేషన్ లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,బెజ్జంకి మండల స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి మండల ఎంపీడీవోను తాజ్పూర్ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ను ఘనంగా సన్మానించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి,భువనగిరి మండల ఎంపీడీవో శ్రీనివాస్ గారిని తాజ్పూర్ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ను మర్యాదపూర్వకంగా కలిసి, ఘనంగా సన్మానించి, మా ప్రాంత ప్రజలకు అన్ని విధాలుగా సహకరించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాలని, పచ్చదనం ,పారిశుధ్యంలో , గ్రామాలు మెరుగుపడేలా చూడాలని, వృద్ధాప్య పెన్షన్లు సకాలంలో అందించాలని అధికారులను కోరారు యాదాద్రి.భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్




## పోలీసుల పహారాలో జన్వాడ గ్రామం

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 15: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్‌పల్లి మండల పరిధిలోని జన్వాడ గ్రామంలో గత రెండు రోజులుగా ఓ ప్రార్ధన మందిరం పై దాడి చేసి పలువురికి తీవ్ర గాయాలు కావడంతో వారిని గాంధీ హాస్పిటల్ తరలించిన సంఘటన తెలిసిందే. గురువారం రాజేంద్రనగర్ డిసిపి, అడిషనల్ డీసీపీ, ఏసిపి, సిఐలు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు సైబరాబాద్ కమిషనర్ ఆదేశాల మేరకు పోలీసులు గ్రామంలో 144 సెక్షన్ విధించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సుమారు 200 మంది పోలీసు బలగాలతో పహారా కాస్తున్నారు.



## రామనర్సు కుటుంబానికి మోటర్ మెకానిక్ ల ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 15యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని మల్లెపల్లి గ్రామానికి చెందిన రేగు రామనర్స కొద్ది రోజుల క్రితం మరణించడంతో గురువారం దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని మోటార్ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళు లర్పించారు.అలాగే మెకానిక్ యూనియన్ సమకూర్చిన21,000/వేల రూపాయలు ఆర్థిక సహాయంగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగాపలువుర ంమాట్లాడుతూ, రామనర్సు మమ్మల్ని విడిచి వెళ్లిపోయినందుకు మాకు చాలా బాధాకరంగా ఉందని ఆయన లాంటి స్నేహాన్ని ఎన్నటికీ మర్చిపోమని అన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు అప్రోజ్,ఎగె రాజు ,పోలెపాక గోపాల్, రమేష్, చంద్రయ్య, లింగస్వామి ,శ్రీశైలం,ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిశు భాకాంక్షలు.... నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 15... లంబాడీ గిరిజనుల ఆరోగ్య దైవం సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా గిరిజనులకు శుభాకాంక్షలు అని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతు మానవాళికి ధర్మమార్గాన్ని అలవాటు చేసేందుకు సంత్ సేవాలాల్ మహారాజ్ హహర్నిశలు శ్రమించారని పేర్కొన్నారు. ఆనాడు బంజార జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారని తెలిపారు.తనదైన శైలితో బోధనాలతో బంజారాల మనస్సును గెలుచుకుని,వారిని భాషపరంగా ఏకతాటిపైకి తెచ్చి ధర్మ మార్గంలో నడిచేలా చేసిన గొప్ప నాయకుల న్నారు.ప్రకృతిని,వన్యజీవులను కాపాడుకుంటూ తల్లిదండ్రులను మహిళలను గౌరవిస్తూ జీవించాలన్నది ఆయన ముఖ్య నిర్దేశం. సేవాలాల్ మహరాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారు. నేడు 285 వ,జయంతి సందర్భంగా వారి ఆశీస్సులతో...గిరిజన బిడ్డలు అభివృద్ధిలో మరింత పురోగతి చెందాలని మనసారా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.



## ఘనంగా శ్రీసంతు సేవాలాల్ 285వ జయంతి వేడుకలు

చింతపల్లి, వార్తమిర్రర్ ఫిబ్రవరి 15 చింతపల్లి మండలం దేన్య తండా గ్రామ పంచాయతీలో ఆంజనేయస్వామి గుడి ప్రాంగణంలో శ్రీ శ్రీ శ్రీ సత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది. దేన్య తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రమావత్ శ్రీనివాస్ మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవము సంత్ శిరోమణి శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని, హిందూ ధర్మం గొప్పతనం బంజారా సోదరులకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా భావిస్తారని అన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ఫిబ్రవరి 15న సెలవు దినంగా తెలంగాణ ప్రభుత్వం ఫిబ్రవరి 2024లో ప్రకటించిందని బంజారా సోదర తరపున హర్షం వ్యక్తం చేశారు. పెరిఫెర్ ఉద్యమం ద్వారా బంజారాలను మతమార్పిడి నుండి కాపాడిన మహోన్నత మహర్షి అని, దైవవే మానుషరూపేణ అవతరించిన ఋషి గా, సేవా గుణమే పరమధర్మమని నమ్మిన తాపసి, బంజారాలకు బతుకు బాటను చూపిన మార్గదర్శి సేవాలాల్ మహారాజ్ అన్నారు. ధన్య తండా ఆంజనేయస్వామి దేవాలయంలో సంత్ సేవాలాల్ మహారాజ్ కి ప్రత్యేక పూజలు నిర్వహించి సేవాలాల్ విశిష్టతను తెలియజేసి బంజారా బంధువులందరికీ సేవాలాల్ 285వ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## 163 జాతీయ రహదారిపై ఇసుక లారీలు, ఇతర ప్రైవేటు వాహనాల డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు ఏటూరు నాగారం ఎస్సై గుర్రం కష్ణప్రసాద్ చేపట్టారు



ఏటూరు నాగారం, ఫిబ్రవరి 15 వార్త మిర్రర్ మేడారం జాతర దష్టిలో పెట్టుకొని ముందస్తు జాగ్రత్తలుగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఇసుక లారీల డ్రైవర్లు, ఇతర ప్రైవేటు వాహనాల చోదకులు మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనాలను సీజ్ చేస్తామని ఎస్సై హెచ్చరించారు. వాహన డ్రైవర్లకు బ్రీత్ ఎనలేజర్‌తో పరీక్షలు చేసి పలువురికి జరిమానాలను విధించారు. మద్యం సేవించి వాహనాలు నడిపి వారి ప్రాణాలను కోల్పోవద్దని ఆయన కోరారు. ఆయన వెంట సివిల్, సీఆర్‌ఫీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



## సమ్మె తో కార్మిక వర్గ ఐక్యతను చాతాలి

### -సిఐటీయు బ్రాంచ్ అధ్యక్షులు వెంకటస్వామి

మందమర్రి ఫిబ్రవరి 15: వార్త మిర్రర్ ప్రతినిధి దేశవ్యాప్తంగా నున్న వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న పర్మినెంట్ కాంట్రాక్టు ఉద్యోగులతో పాటు సింగరేణి కార్మికులు బొగ్గు రంగంలో జరుగుతున్న కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక్కరోజు సమ్మెలో పాల్గొని విజయవంతం చేసి కార్మికుల ఐక్యతను చాటాలని సింగరేణి కాలరిస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి,కార్యదర్శి అల్లి.రాజేందర్ లు అన్నారు.గురువారం ఏరియాలోని ఆర్కే ఒసిపీ,కాసిపెట్ 1 గనులపై సమ్మె అవశ్యకతను కార్మికులకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేసి వారు మాట్లాడారు. దేశ వ్యాప్త సమ్మెలో సిఐటియు తో పాటు ఏఐటియుసి,ఐఎన్టియుసి,హెచ్ ఎంఎస్,యూనియన్లు కలిసి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని ఇప్పటికే కోల్ ఇండియాలో వేలంపాటలు నిర్వహిస్తు తెలంగాణలో సింగరేణికి కేటాయించే గనులను వేలం పాటలు వేస్తున్నారని ఇప్పుడు నడిచే బొగ్గు బావులను కోల్ ఇండియాలో వేలం పాటలు వేయడం జరుగుతుందని భవిష్యత్తులో సింగరేణికి ఆ ప్రమాదం సైతం పొంచి ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.సిఎంపిఎఫ్ ను 10 శాతానికి లేదా పూర్తిగా తగ్గించే కుట్రలు చేస్తున్నారని సమ్మె హక్కు సైతం కార్మిక వర్గానికి లేకుండా చేస్తున్న విధానాలను మరియు బొగ్గు గనుల వేలం పాటలను సమ్మె చేసి తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని వారు కార్మికులను కోరారు.కొన్ని సంఘాలు సమ్మె నోటీసు ఇవ్వడంలో చూపిన శ్రద్ధ సమ్మె చేయమని చెప్పడానికి వెనకాడుతున్నారని మరికొందరు సోషల్ మీడియాలో మాత్రమే పోస్ట్ లు పెడుతూ మేము సమ్మెలో ఉన్నామని చెబుతూ మభ్యపెడుతున్నారని వారు మండి పడ్డారు.దేశవ్యాప్తంగా కార్మికులందరికీ నష్టం కలుగుతుందని చెబుతున్న యూనియన్లు సింగరేణిలో చెప్పడానికి ఎందుకు వెనకడుగు వేస్తున్నారో కార్మికులు గమనించాలని సూచించారు. సింగరేణి కార్మికులు స్వచ్ఛందంగా విధులను బహిష్కరించి దేశవ్యాప్త కార్మికులందరితో పాటు బొగ్గు గని కార్మికులు కూడా సమ్మెతో కార్మిక వర్గం ఐక్యతను చాటాలని వారు కార్మికులను కోరారు.



## ఓయూ నూతన ఏసీపి ని కలిసిన బహుజన విద్యార్థి సంఘాల నేతలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 15 .... ఓయూ నూతన ఏసిపి జగన్ ను బహుజన విద్యార్థి సంఘాలు,ఓ యూ జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బహుజన జేఏసీ చైర్మన్ వేల్పుల సంజయ్, ఓ యూ జాక్ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి తదితరులు ఏసిపి జగన్ కు పుష్పగుచ్చా న్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.




## పల్లెర్లలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా గ్రామ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపిటిసి సోలిపురం మల్లారెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 15 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామము లో ప్రత్యేకపారిశుధ్య కార్యక్రమం లో భాగంగా గ్రామ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి.వారు మాట్లాడుతూ గ్రామాన్ని ఎల్లప్పుడూ పచ్చదనం పరిశుభ్రంగా ఉంచాలని గ్రామ అభివృద్ధిలో ప్రజలు పాలుగోనాలని ఎలాంటి మద్యం, మత్తు పదార్థాలు, గుట్కా నిషేధంపై యువత ముందుఉండాలని అన్నారు. అదేవిధంగా పంచాయతీ సిబ్బందిని సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో స్పెషల్ ఆఫీసర్ జూలురు పద్మావతి పంచాయతీ కార్యదర్శి ఇంజ నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ గుర్రం సురేష్, వి ఓ ఏ మేడి రామాలచ్మయ్య, అంగన్వాడీ టీచర్స్, ఆశలు గ్రామ ప్రజలు పాలుగోన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగం పొందిన గౌడ యువతి యువకులను సన్మానించిన గౌడ సంఘము అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 15 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం) మండల కేంద్రంలో ఇటీవల విడదల అయిన పోలీస్ నియామకాల్లో ఉద్యోగం సాధించిన మల్లం సూర్య ప్రకాష్ గౌడ్, బత్తిని సునీత గౌడ్, లోడి అఖిల గౌడ్ , బీసు నరేష్ గౌడ్ లని గురువారం రోజు గౌడ సంఘము కార్యాలయంలో ఘనంగా శాలువలతో సన్మానించి అభినందించిన గౌడ సంఘము నాయకులు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘము మండల అధ్యక్షులు రంగ సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్, గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ గౌడ్,ప్రధాన కార్యదర్శి బొడిగే వెంకన్న గౌడ్, దేవస్థాన చైర్మన్ గుండెగాని ఐలయ్య గౌడ్,పంజాల ఐలయ్య గౌడ్, పరకాల నరసయ్య గౌడ్,రంగ శేఖర్ గౌడ్, రంగ స్వామి గౌడ్, పరకాల వెంకన్న గౌడ్, లోడి వెంకటయ్య గౌడ్,మాథ సతయ్య గౌడ్, బూడిద శేఖర్ గౌడ్, గుండెగాని కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## వామ్మో ఇది ఊరు కాదు ఐఏఎస్ ఫ్యాక్టరీ..! 75 ఇళ్లున్న ఈ గ్రామంలో 51 మందికి పైగా ఐఎఎస్,ఐపీఎస్ అధికారులే

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 15 :ఈ ఊరి నీటిలో, గాలిలో ఏదైనా మాయాజాలం ఉండి ఉండాలి.. లేకపోతే కేవలం 75 ఇళ్లున్న గ్రామంలో 51 మందికి పైగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఎలా ఉంటారు?! అవును, ఈ ఊరు ఒక గ్రామం కాదు..ప్రతి ఇంట్లో ఒక ఐఎఎస్, ఐపిఎస్ లు ఉంటారు.. కాబట్టి దీనిని ఐఎఎస్ ఫ్యాక్టరీ అని పిలుస్తారు. అందుకే ఈ చిన్న గ్రామం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.ఉత్తరప్రదేశ్‌లోని జౌన్‌పూర్ జిల్లాలోని మాధోపట్టి అనే గ్రామం ఇప్పటివరకు దాదాపు 51 మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను తయారు చేసింది. యూపీ రాజధాని లక్నో నుండి 300 కిలోమీటర్ల దూరంలో ఉన్నఈ మాధోపట్టి గ్రామం దేశానికి అత్యధిక ఐఏఎస్, ఐపీఎస్ లను అందించింది. అందుకే ఈ గ్రామం ఎంతో ప్రత్యేకం. ఇంతమంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను తయారు చేసిన ఈ చిన్న గ్రామం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఈ ఊరి నీటిలో, గాలిలో ఏదైనా మాయాజాలం ఉండి ఉండాలి.. లేకపోతే కేవలం 75 ఇళ్లున్న గ్రామంలో 51 మందికి పైగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఎలా ఉంటారు?! అవును, ఈ ఊరు ఒక గ్రామం కాదు..ప్రతి ఇంట్లో ఒక ఐఏఎస్ ఐపీఎస్ లు ఉంటారు.. కాబట్టి దీనిని ఐఏఎస్ ఫ్యాక్టరీ అని పిలుస్తారు. దీంతో భారతదేశంలో సివిల్ సర్వీసెస్‌లో అత్యధిక అభ్యర్థులు ఉన్న గ్రామంగా మాధోపట్టి నిలిచింది.ఈ గ్రామం 'ఐఏఎస్ ఫ్యాక్టరీ'గా పేరు పొందింది. ప్రతియేటా ఉన్నత అధికారులను ఉత్పత్తి చేస్తూనే ఉంది. జౌన్‌పూర్ జిల్లాలోని ఈ గ్రామానికి కోచింగ్ సెంటర్‌లు లేవు. కాబట్టి, ఈ ఘనత మరింత మెచ్చుకోదగినది..! ఇక స్థానిక పండుగల సమయంలో ఈ ఊరికి వచ్చే రోడ్లన్నీ ఎరుపు , నీలం లైట్లతో వచ్చే కార్లతో రద్దీగా మారుతుంటాయి.



## సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 15 :యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం చీకటిమామిడి గ్రామంలో శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ధనావత్ భీకు నాయక్ , స్థానిక ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్ గూదే బాల నరసింహ మరియు బొమ్మలరామారం సద్గురు సేవాలాల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రత్యేక పాలన అధికారి అధ్యక్షతన గ్రామసభ

సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 15( వార్త మిర్రర్ ):ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాల ముగింపు సందర్భంగా నారాయణపూర్ మండల గుజ్జ గ్రామంలో ప్రత్యేక అధికారి వెంకన్న ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలో పరిశుభ్రత వాతావరణం నెలకొల్పాలని, పారిశుద్ధ్య వార్షికోత్సవాలలో పని చేసిన సిబ్బందిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి. లింగస్వామి, హెల్త్ ఆఫీసర్ సంపత్ రెడ్డి, మైల యాదవ్ రెడ్డి, చాడ నరసింహ, ఎలిజాల శ్రీను, కారోబార్ లింగస్వామి, యాదయ్య, లక్ష్మయ్య శంకరమ్మ, సతీష్, అండాలు, లక్ష్మీదేవి, గ్రామస్తులు పాల్గొన్నారు



## కల్లుగీత కార్మిక సంఘం ఉద్యమ నిర్మాత బొమ్మగాని ధర్మబిక్షం గౌడ్ 102వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన గౌడ సంఘం అధ్యక్షుడు పంజాల నర్సయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 15 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం)మండల కేంద్రంలోకల్లుగీత కార్మిక సంఘం ఉద్యమ నిర్మాత, నిరంతరం గీతన్నల సమస్యలపై అహర్నిశలు కొట్లాడిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్లగొండ జిల్లా మాజీ పార్లమెంట్ సభ్యులు అమరజీవి కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం 102వ జయంతి సందర్భంగా ఆత్మకూర్(ఎం) గౌడ సంఘము అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో మహనీయునికి విప్లవ జేజేలు పలుకుతూ ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్,కల్లు గీతకార్మిక సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలాగాని జయరాములు గౌడ్, రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్, మండల అధ్యక్షులు రంగ సత్యనారాయణ గౌడ్, గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ గౌడ్,ప్రధాన కార్యదర్శి బొడిగే వెంకన్న గౌడ్ డైరెక్టర్ లు రంగ స్వామి గౌడ్,బూడిద నాగరాజు గౌడ్,సీనియర్ నాయకులు, పరకాల నర్సయ్య గౌడ్,గుండెగాని ఐలయ్య గౌడ్ ,పోనగని జహంగీర్ గౌడ్,ముద్దసాని సిద్దులూ గౌడ్,కట్టెకొల హన్మంతు గౌడ్,లోడి వెంకటయ్య గౌడ్,నాతి స్వామి గౌడ్,మాథ సతయ్య గౌడ్,లోడి నర్సింహ గౌడ్,యువ నాయకులు పోతగాని మల్లేశం గౌడ్, చెరుకు శ్రీనివాస్ గౌడ్, బూడిద శేఖర్ గౌడ్, చితర్ల అనిల్ గౌడ్,నాతి నరేష్ గౌడ్, గుండెగాని కిరణ్ గౌడ్, మాథ మత్యాగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల17న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

మందమర్రి, ఫిబ్రవరి 15 : వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో ఈ నెల 17 న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని సింగరేణి ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు డా, విశ్వనాథ మహర్షి మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించబడునని, ఈ వైద్య శిబిరానికి ఇంతకు ముందు హాజరైన వారు, కొత్తగా వైద్యం కోసం వచ్చే వారు అందరూ హాజరై, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కురుమల ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవానికి కురుమ యువ సైన్యం కదలి రావాలి

### యాదాద్రి జిల్లా కురుమ యువ చైతన్య జిల్లా కార్యదర్శి ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర కురుమల ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవానికి కురుమలు సంఖ్యలో పాల్గొని భవన ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి. కోరారు ర్యాకల శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ .ఫిబ్రవరి 18 న మధ్యాహ్నం రెండు గంటలకు కోకాపేట సెజ్ లో కురుమల ఆత్మగౌరవ భవనం (దొడ్డి కొమురయ్య భవన్) ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధిరామయ్య, హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ రాష్ట్ర రవాణా , బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం లు హాజరవుతారని తెలిపారు. సుమారు ఐదు ఎకరాల విస్తీర్ణంలో, ఐదు కోట్ల రూపాయలతో నిర్మించిన భవనాన్ని కురుమ కులస్తులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కురుమలు, షెఫర్డ్స్, కురుమ కుల పెద్దలు, కురుమ యువ సైన్యం, అధిక సంఖ్యలో హాజరై, ప్రారంభోత్సవ కార్యక్రమం ను విజయవంతం చేయాలని వారు కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా కురుమ యువ చైతన్య జిల్లా కార్యదర్శి ర్యాకల శ్రీనివాస్



## పట్టు వస్త్రాలంకరణలో తీదేడు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శివర్ల శంకర్ యాదవ్

చింతపల్లి, వార్తమిర్రర్ ఫిబ్రవరి 15చింతపల్లి మండలం తిదేడు గ్రామానికి చెందిన మర్ల యాదయ్య కుమార్తె పట్టు వస్త్రాలంకరణలో పాల్గొన్న తీదేడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శివర్ల శంకర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు. చింతపల్లి సాయి సన్నిధి సమీపంలో ఉన్న సాయి సుమంగళి గార్డెన్స్ లో జరిగిన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులతో శివర్ల శంకర్ హాజరై చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. ఈ వేడుకలో షేక్ బలే మియా, మర్రు మీనారావు, బాలగోని శీను గౌడ్, మర్ల శ్రీరాములు యాదవ్, దాసరి మల్లేష్ యాదవ్, జక్కుల మల్లయ్య యాదవ్, ఉడత లింగయ్య యాదవ్, గుణమోని శ్రీనివాస్ ముదిరాజ్, గుణమోని మల్లయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## కోరుట్ల నూతన మున్సిపల్ కమిషనర్ కు ఘన సన్మానం

కోరుట్ల:వార్త మిర్రర్ ప్రతినిధి ఫిబ్రవరి 15.గురు వారం కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతిని వెంకటేష్ రూపేష్ , రంజిత్ , దేవానందం , తెలంగాణ శక్తి రిపోర్టర్ కొండ్లెపు సాయి కృష్ణ , మీడియా టుడే ఆర్సీ రిపోర్టర్ జవ్వాజి గంగాధర్ , సూర్య రిపోర్టర్ నామాల రాకేష్ లు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది . ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో మొదటి పోస్టింగ్జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తించి , మరలకోరుట్ల మున్సిపల్ కార్యాలయంనకు కమిషనర్ గా రావడం చాలా ఆనందంగా వుంది అని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే తాను ప్రజలకు అన్ని వేళల్లో అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తాని తెలిపారు .



## ట్యాంకు బండి పై ధర్మ బిక్షం విగ్రహం ఏర్పాటు చేయాలి

### గీత పనివారాల సంఘం జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి

సంస్థాన్ నారాయణపూర్ వార్త మిర్రర్ :యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం జయంతి వేడుకలను ఘనంగా సంఘ జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాట యోధుడని కొనియాడారు... ట్యాంకు బండిపై విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అన్నారు.. ఈ కార్యక్రమంలో గీతా పనివారల సంఘం అధ్యక్షులు నీళ్ల గాలయ్య, కంఠమహేశ్వర స్వామి దేవాలయం అధ్యక్షుడు రాపర్తి కరుణాకర్,మొగుదల సత్తయ్య పాలకుర్ల యాదయ్య, వీరమల్ల యాదయ్య,నీళ్ల యాదయ్య, లింగస్వామి, ముత్యాలు, యాదయ్య, స్వామి, చంద్రయ్య, ఐటిపాముల అంజయ్య, పల్లె రాములు, రాములు, రాజు, రఘు తదితరులు పాల్గొన్నారు

## మూసి వాగు నుండి ఇసుక అక్రమ తరలింపు

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 15వలిగొండ మూసి వాగు నుండి ఇసుక అక్రమ రవాణాజరుగుతున్నట్లు పక్కా సమాచారం పోలీసులకుఅందడంతో పుటాహుటిన వలిగొండ ఎస్సై డి మహేందర్ లాల్ తమ సిబ్బందితో తరలిస్తున్న ప్రాంతానికి వెళ్లడంతో బొలుగుల విష్ణు తన ట్రాక్టర్ నెంబం 30టీ0823 తో పట్టు పడడంతో తప్పించు కునేందు కుప్రయత్నించగా అతనిని పట్టుకొని విచారించగా పర్మిషన్ లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు అంగీకరించారు. అతని తల్లి బోలుగుల నాగమ్మ కూడా మూసీ నదిలో ఇసుకను చోరీకి పాల్పడి అనుమతి లేకుండా ఇసుకను అక్రమ రవాణా చేస్తున్నట్లునిర్ధారించడంతో దానిపై వీరిద్దరిని విచారించగా,నేరం చేసినట్లు అంగీ కరించారు. దీనితో ట్రాక్టర్ సీజ్ చేస్తున్నట్లు వలిగొండ ఎస్సై డి మహేందర్ లాల్ తెలిపారు.

## చేనేత రంగాన్ని పట్టించుకోని ప్రభుత్వం

### యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు - దోర్నాల గజేందర్



చౌటుప్పల్ , ఫిబ్రవరి 15( వార్త మిర్రర్ ):చేనేత రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కార్మికుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు బడ్జెట్ కేటాయించకపోవడంతో ఆ పథకాలు కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంది. గత ఆగస్టు, నవంబర్ నెలల్లో జియో ట్యాగింగ్ కలిగిన నేతన్నలకు రూ. 2వేలు, ఇద్దరు అనుబంధ కార్మికులకు ఒక్కొక్కరికి రూ. 500 చొప్పున మొత్తం మూడు వేల రూపాయలు నేరుగా బ్యాంక్ ఖాతాలో జమ చేసే వారు. ఇప్పుడు వాటి గురించి అడిగేవారు కరువయ్యారు. ఈ విషయమై నాయకుల ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి, జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాలని చేనేత రంగాన్ని కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలియాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు– దోర్నాల గజేందర్



## సంత్ సేవాలాల్ 285 వ జయంతి వేడుకలు

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 15.కోరుట్ల పట్టణంలో గల బంజారా కాలనీలో సంతు సేవాలాల్ విగ్రహం దగ్గర ఈరోజు బంజారా నాయకులు ఘనంగా జయంతి వేడుకలను నిర్వహిస్తూ సంత్ సేవాలాల్ చేసిన చేసిన సేవలను కొనేయాడుతూ గిరిజన జాతికి చెందిన సేవాలాల్, తన బంజారా బిడ్డలు కొండలు,గుట్టల ప్రక్కన బ్రతుకుతున్న తన జాతి బిడ్డలను ఏకతాటిపై తేవడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడు తన జీవితం మొత్తం పెళ్లి చేసుకోకుండా తన జాతిని ఐక్యమత్యం చేసిన గొప్ప నాయకులు మా జాతి బిడ్డలకు ఆదర్శంగా నిలిచారు అని బంజారా బిడ్డలు కొనియాడారు దాంట్లో భాగంగా ఈరోజు కోరుట్ల పట్టణంలో గల బంజారా కాలనీలో ఘనంగా ఆటపాటలతో సంతు సేవాలాల్ గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భారతీయ యువ మోర్చరాష్ట్ర అధ్యక్షులు దయ్య రఘు, మరియు బహుజన నాయకులు గోరుమంతుల సురేందర్, బంజారా నాయకులు పూల్ సింగ్, జి జి నాయక్, వెంకట రాములు, లక్ష్మణ్, శంకర్, మహిళలు లింభా బాయ్, రాజు భాయ్, శారద, సుపన, రూప, మమత, సేవంత, అమృత, నర్సి భాయ్, పిల్లలు పాల్గొన్నారు




## జిల్లా మానిటరింగ్ టీం పరిశీలన

### జిహెచ్ఎం పదోన్నతి పొందిన బోగ రమేష్ కు భగవద్గీత ప్రదానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 15రాయికల్ మండలంలోని రామాజీపేట్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థుల ఎఫ్.ఎ. మార్కులను, రికార్డులను జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు బోగీ రమేష్, బొమ్మకంటి రవి కుమార్, మండలోజు రవీందర్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలని క్రమశిక్షణ కలిగి వుండాలని వార్షిక పరీక్షల్లో శతశాతం ఫలితాలు సాధించాలని కోరారు. ఈ మధ్యనే నూతనంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గా పదోన్నతి పొందిన, టిపిటిఫ్ జిల్లా అధ్యక్షులు గా బాధ్యతలు నిర్వహిస్తున్న బోగ రమేష్ కు ఆర్.యు.పి.పి.టి జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి, గ్రామ వాస్తవ్యులు వేల్పుల స్వామి యాదవ్ భగవద్గీత ప్రదానం చేసి అభినందనలు తెలిపి అయోధ్య శ్రీరామ చంద్ర ప్రభువు విగ్రహ ప్రాణప్రతిష్ఠ ప్రత్యేక సంచిక పుస్తకాలను మానిటరింగ్ టీం సభ్యులకు, పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్ కు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, తంగళ్ళపెల్లి సతీశ్ కుమార్, బూసి రమ, అంజుం బేగం, మైస శేఖర్, చిటేటి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



## పరీక్ష ప్యాడ్ లు పెన్నులు పంపిణీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 15రాయికల్ పట్టణంలోని మైతాపూర్ గ్రామ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సహృదయ్ ఫౌండేషన్ చైర్మన్ గంగుల శ్రీనివాస్ 22 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులకు మా వంతుగా ఇలా సహకారం అందించాం అని పాఠశాల అభివృద్ధిలో గ్రామస్తులందరూ భాగస్వామ్యులై ప్రభుత్వ పాఠశాలలో ముందంజలో ఉంచాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ మోహన్ రెడ్డి, నాయకులు సంగ మహిపాల్,మనోజ్,తదితరులు పాల్గొన్నారు.

## డబ్బులు డిమాండ్ చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి15:సర్కిల్ పరిధిలోని త్యాగరాయ నగర్ లో సింగిరెడ్డి రాజిరెడ్డి అనే వ్యక్తి తన ప్లాట్లు ఇంటి నిర్మాణం చేపడుతుండగా మల్లికార్జున అనే వ్యక్తి మూడు లక్ష రూపాయలు డిమాండ్ చేయడంతో బాధితులు కుషాయిగూడ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం త్యాగరాయ నగర్ లో తన ఇంటి పై పెంట్ హౌస్ నిర్మిస్తుండగా మల్లికార్జున్ అనే వ్యక్తి ఈనెల 6వ తేదీన ఉదయం 11:30 గంటల సమయంలో 8688886899 నెంబర్ నుంచి ఫోన్ చేసి తాను రెండు రాష్ట్రాల ఎం.కె.న్యూస్ ఛానల్ సీఈఓ ను అక్రమంగా పెంట్ హౌస్ నిర్మాణం చేపడుతున్నావ్ కాబట్టి మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని పలుమార్లు డిమాండ్ చేశారు. సీఎం బీట్ చూసే14 మంది రిపోర్టర్లలో తాను ఒకడినని అడిగినంత డబ్బులు ఇవ్వకపోతే సమస్యలు తప్పవని బెదిరించినట్లు బాధితుడు రాజిరెడ్డి తెలిపారు. మల్లికార్జున అనే వ్యక్తి తనను భయభ్రాంతులకు గురి చేశాడని, మానసికంగా ఇబ్బంది పెట్టాడని బాధితుడు తెలిపారు. బాధితుడు సింగిరెడ్డి రాజిరెడ్డి కుషాయిగూడ పోలీసులను ఆశ్రయించగా రెండవ అడిషనల్ ఎం ఎం కోర్టు ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి ఎస్సై ఉపేందర్ యాదవ్ దర్యాప్తు జరుపుతున్నారు.



## ఆరు గ్యారంటీల ను కాంగ్రెస్ అమలు చేస్తుంది

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 15.కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అడెపు కమల మధు కోరుట్ల లోని 15వ వార్డులలో గృహజ్యోతి పథకంలో వివరాలు సేకరణ. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని 15 వ వార్డు కౌన్సిలర్ అడెపు కమల మధు అన్నారు.. బుధవారం పట్టణంలోని హాజిపుర ఉర్దూ ఘర్ లో గృహజ్యోతి పథకం కింద200 యూనిట్లకు , ఉచిత విద్యుత్, అందించేందుకు సంబంధించిన వివరాలను విద్యుత్ అధికారులు సేకరించి ఆన్లైన్ చేశారు, అర్హులను గుర్తించేందుకు ఏర్పాటుచేసిన ప్రత్యేక కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ 15 వ వార్డు కౌన్సిలర్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పని మడిమ తిప్పని ప్రభుత్వమని రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజాపాలనలో ప్రతి పేదవాడికి స్వేచ్ఛగా మేలు జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికీ ఆరు గ్యారెంటీలో రెండు గ్యారెంటీ అమలు అవుతున్నాయని, మహిళలకు ఉచిత బస్సు గ్యారంటీని చూసి బీఆర్ఎస్ నాయకులు బాధపడుతున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ 6 గ్యారంటీలో భాగంగా ఒకటైన గృహ జ్యోతి పథకం లోని 200 యూనిట్ల ఉచిత కరెంటు పథకాన్ని ఆన్లైన్ చేసుకొనిసద్వినియోగం చేసుకోవాలిఆరు గ్యారెంటీల ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి మేలు జరుగుతుందని రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ వలన నిరుద్యోగ యువత జీవితాలు బాగుపడతాయి, ఇల్లు లేని నిరుపేదలకు గృహజ్యోతి పథకం కూడా ద్వారా అందరిలో అమలు ఆవుతుందని, రాబోయే ఇందిరమ్మ రాజ్యం సోనియాగాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వం ఏర్పడుతుందన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం మతోన్మాద ప్రభుత్వం ఓడించి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు మద్దతు పలకాలని ఆయన పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో విద్యుత్తు సిబ్బంది, ఏ ఈ శ్యామ్ లైన్ మెన్ గంగాధర్ , 15వ వార్డు కౌన్సిలర్ అడెపు కమల మధు,కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి నజీముద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అడెపు మధు, ఎంఎం అలి, మీర్జా ముక్రాం, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 15రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో క్రీ శే ఎంబారి గంగారెడ్డి లక్ష్మీ స్మారకార్థం వారి కుమారుడు తాజా మాజీ వార్డు సభ్యులు ఎంబారి సురేష్ విలేజ్ లెవెల్ టోర్నమెంట్ నిర్వహించగా గురువారం రోజున ముగిస్తున్న సందర్భంగా ముఖ్య అతిథులుగా తహసిల్దార్ అబ్దుల్ ఖయ్యూం, డాక్టర్ గురువారెడ్డి, డాక్టర్ మల్లారెడ్డి లు హాజరయ్యారు. రన్నర్, విన్నర్ విజేతలకు మేమేంటోలు అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అబ్దుల్ ఖయ్యూం మాట్లాడుతూ యువత క్రీడలు ఆడడం వల్ల చెడుదారులు పట్టకుండా ఉంటారని అలాగే సామాజిక సేవా కార్యక్రమాలు చేసి గ్రామానికి మంచి పేరు తేవాలని వారికి మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. అనంతరం డాక్టర్లు మాట్లాడుతూ క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని క్రీడలు ఆడడం వల్ల మానసిక ఒత్తిడి దూరమై ఆరోగ్యంగా ఉంటారని మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని క్రీడలు ఆడడం వల్ల బిపి, షుగర్ లాంటి వ్యాధులు రాకుండా ఉండే అవకాశం ఉంటుందని అన్నారు. అనంతరం ఇద్దరు డాక్టర్లు వివేకానంద స్పోర్ట్స్ క్లబ్ కు 30 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే సామాజిక సామాజిక సేవకుడు మున్ను మాట్లాడుతూ యువత రక్తదాన కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. అనంతరం సామాజిక సేవకుడు మున్నుకు డాక్టర్ రేట్ వచ్చిన సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎద్దండి భూమారెడ్డి, గోపి మాధవి రాజారెడ్డి, పునుగోటి వెంకటేశ్వరరావు,మండ రవి, పోరండ్ల రాజారెడ్డి, వివేకానంద స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు, గ్రామస్తులు యువత పాల్గొన్నారు.



## తిమ్మాపురం గ్రామ పంచాయతీ ప్రత్యేక పాలనాధికారి ఎం సునీల్ ప్రసాద్ అధ్యక్షతన గ్రామసభ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 15 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో గురువారం రోజు ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాల ముగింపు సందర్భంగా గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఐబీ డిఈఈ ఎం సునీల్ ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలోని వీధుల్లో పరిశుభ్రతను పాటించాలి అని, స్వచ్ఛమైన వాతావరణాన్ని నెలకొల్పాలని,ప్రత్యేక పారిశుద్ధ్య వార్షికోత్సవాలలో పని చేసిన సిబ్బందిని సన్మానించి అభినంచిన గ్రామ ప్రత్యేక అధికారి సునీల్ ప్రసాద్. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి. రమేష్,ఉపాధి హామీ పథకం ఏఫ్ఏ ఎన్ రవిందర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్ బట్టు వైష్ణవి, విబికే ఎన్ సరిత రవిందర్ రెడ్డి,ఆశకార్యకర్త రాచమల్ల రజిత శ్రీహరి, కారోబార్ కోల మచ్చగిరి గౌడ్, గ్రామ పంచాయతీ సిబ్బంది దేవరాజు రాజశేఖర్, వేముల రాములమ్మ, కోల మల్లయ్య గౌడ్, బట్టు బిక్షపతి, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# సుల్తాన్ పల్లి గ్రామానికి నిధులు మంజూరు

## కృతజ్ఞతలు తెలిపిన మాజీ సర్పంచ్ దండు ఇస్తారి

శంషాబాద్ వార్త మిర్రర్ : గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం తమ లక్ష్యమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. గురువారం సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ దండు ఇస్తారి ఆధ్వర్యంలో ఆ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని అన్నారు. సుల్తాన్ పల్లి గ్రామానికి సీసీ రోడ్డు నిర్మాణానికి ఎన్ ఆర్ జి ఎస్ నిధుల నుంచి 10 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ప్రభాకర్ గౌడ్, మల్లికార్జున్, పాండురంగారెడ్డి, వీరేశం సిద్దయ్య భీష్మ గౌడ్, సిద్దు, కృష్ణ,ఈశ్వరయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి



కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి15:చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కుషాయిగూడ గ్రామానికి చెందిన సింగిరెడ్డి వెంకట్ రెడ్డి నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సింగిరెడ్డి వెంకటరెడ్డి పేరును ప్రకటించి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సింగిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి,ప్రజా సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.పార్టీలో నాయకులను,కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా ఐక్యంగా ముందుకు సాగుతానన్నారు.తనను అధ్యక్షుడిగా నియమించిన పార్టీ అధిష్టానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సింగిరెడ్డి వెంకటరెడ్డిని పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు సీతారాం రెడ్డి,గోపాల్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి,లింగం నాయక్,ముస్తాక్,వీరా నాయక్,ఖాదీర్,వెంకటేష్ గౌడ్,హీరలాల్ నాయక్,వెంకటేష్,రాగిరి శ్రీకాంత్ గౌడ్,క్రాంతి, చరణ్,సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలతో మానవాళికి ముప్పు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 15ప్రత్యేక పరిశుద్ద వారోత్సవాల్లో భాగంగా రాయికల్ మండలం తహసిల్దార్ ఆలూరు ప్రత్యేక అధికారి ఎం ఏ కయ్యుమ్ పాల్గొన్నారు....మద్యపానం, గుట్కా, బీడీ,సిగరెట్టు,గంజాయి వంటి మత్తు పదార్ధాలతో మనకు కలిగే నష్టం గూర్చి అవగాహన కల్పించారు. .వీటిని అరికట్టుటలో ప్రజల భాగస్వామ్యం గూర్చి వివరించారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి, వెంకటేష్, నర్సయ్య, సతీష్, మల్లారెడ్డి, కార్యదర్శి రాజశ్రీ, గోదావరి తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన శేషగిరిశర్మ

మిర్యాలగూడ ఫిబ్రవరి 15:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండల ఎంపీడీఓగా యం.శేషగిరిశర్మ గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఎంపిడిఓగా ఉన్న గార్లపాటి జ్యోతిలక్ష్మి సంగారెడ్డి జిల్లాకు బదిలీ కాగా ఆమె స్థానంలో వచ్చారు. ఇంచార్జి ఎంపిడిఓ అయిన కార్యాలయం సూపరింటెండెంట్ పి. కరుణాకర్ రావు ఆయనకు ఛార్జ్ అప్పగించారు. ఆయన ఇప్పటివరకు వికారాబాద్ జిల్లా పరిగి మండలంలోఎంపిడిఓ బాధ్యతలు నిర్వహించి బదిలీపై మిర్యాలగూడ మండలానికి వచ్చారు.



# ఘనంగా సంత్ సేవాలాల్ జయంతోత్సవాలు

కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి15:బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ ఆశయాలను గిరిజనులు ఆదర్శంగా తీసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.చర్లపల్లి డివిజన్ లో శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ర్యాలీ లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబాడీల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహరాజ్ ఒకరని, కులదైవంగా భావించి ప్రతి ఒక్కరు ఆరాధిస్తారని తెలిపారు.ఆయన సేవా మార్గంలో ప్రతి ఒక్క గిరిజనుడు నడుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయంలో అన్ని వర్గాల మనోభావాలను గుర్తించి ఆయా వర్గాలకు సముచిత స్థానం కల్పించిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించించి వారిని ఘనంగా గౌరవించుకున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు,గిరిజన సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని ప్రారంభించిన లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కే.శ్రీరామకృష్ణ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 15 చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గురువారం ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కే.శ్రీరామకృష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ ఆర్థిక అక్షరాస్యత పెంపొందించుకోవాలని,ఆర్థిక వ్యవహారాలు,రిజర్వ్ బ్యాంకు గుర్తించిన ఆర్థిక సంస్థల ద్వారా చేయాలని కోరారు. ఈ ఆర్థిక సంస్థలో ఆర్థిక మోసాలు జరిగితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్ మెన్ ద్వారా పరిష్కారం పొందచ్చన్నారు. బ్యాంకులు అందించే సేవింగ్ పథకాలను, రుణ పథకాలను, బీమా పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. అందించేసేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కీర్తి,చౌటుప్పల్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ రవ్వ కోటేష్, ఎస్ఎస్ టి ఆర్గనైజేషన్ డిస్టిక్ కో ఆర్డినేటర్ కే. నాగరాజు ,బ్రాంచి కౌన్సిలర్స్ వై. కళ్యాణ్ బాబు,డి పూజ, కూచిమల్ల భగవంత్, ఏ.బీమ్ రాజ్, బత్తుల సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## తాళం వేసిన ఇంట్లో పట్టపగలు రూ48,000లు చోరీ

మిర్యాలగూడ, ఫిబ్రవరి 15:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో తాళం వేసిన ఇంట్లోపట్టపగలు మధ్యాహ్నం ఒకటిన్నరకు దొంగలు పడి సుమారు 48,000రూపాయలు చోరి చేశారు. బీరువా తాళాలు ధ్వంసం చేసి అందులో నుండి డబ్బులు దొంగలించుకుపోయారు. శివాని లక్ష్మి ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.



# 20 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

## టాటా వాహనం సీజ్

మిర్యాలగూడ ఫిబ్రవరి 15:-( వార్త మిర్రర్)నల్గొండ జిల్లా సరిహద్దు ఆంధ్ర బార్డర్ చెక్ పోస్ట్ వద్ద బుధవారం అర్ధరాత్రి తనిఖీ లో భాగంగా దామరచర్ల మండలం వాడపల్లి ఎస్సై ఈ. రవి ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. మిర్యాలగూడ నుండి దామరచర్ల మండల కేంద్రం వైపు నుంచి టాటా యోధా వాహనం ఆంధ్రకు సుమారు 20 క్వింటాల పిడిఎస్ బియ్యం ను తరలిస్తుండగా వాడపల్లి పోలీస్ వెంబడించి బార్డర్ చెక్ పోస్ట్ వద్ద పట్టుకున్నారు. ఈ సమయంలో వాహన డ్రైవర్ తన వాహనాన్ని వదిలి పరారైనాడు. ఈ మెయిల్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# తహసిల్దార్ నీ కలిసిన పల్లపు బుద్ధుడు



చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మండల నూతన తహసిల్దార్ సన్మానించిన తెలంగాణ ఉద్యమ సీనియర్ నేత పల్లపు బుద్ధుడు. చిట్యాల మండలానికి నూతనంగా తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన జి.కృష్ణ తెలంగాణ ఉద్యమ సీనియర్ నేత పల్లపు బుద్ధుడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసినారు.



## స్నేహితుడి కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 15 ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన రాయికల్ పట్టణానికి చెందిన గట్టుపెల్లి రాంబాబు చికిత్స కోసం 1996-97 పదవ తరగతి స్నేహితులు రూ.1లక్ష 500 ఆర్థిక సాయాన్ని గురువారం కుటుంబ సభ్యులకు అందించారు.తోటి మిత్రుడు త్వరగా కోలుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆర్థిక సాయం అందించిన పదవ తరగతి పూర్వ విద్యార్థులకు రాంబాబు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మచ్చ శేఖర్, రాచర్ల ఆంజనేయులు,సిలివేరి సురేష్, భూమి మహేష్,సాంబారు శ్రీనివాస్,బెజ్జంకి హరికృష్ణ, కడార్ల శ్రీనివాస్,మండ రమేష్,వాసం శివకుమార్,పురెల్లి శ్రీనివాస్,రాజేశం,బసవరాజు,శ్రీపతి సత్తయ్య,మారంపల్లి రమేష్,బండి రామకృష్ణ, మ్యాకల నరేష్,మచ్చ కృష్ణ,పడాల రమేష్, పిన్నం శెట్టి రమేష్ పాల్గొన్నారు.




# ముఖ్య కార్యకర్తల సమావేశం లో డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్

చిట్యాల వార్తా మిర్రర్:భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్ లో నిర్వహించడం జరిగింది ఈ సమావేశాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ రేపు దేశవ్యాప్త సార్వత్రిక బందుకు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది అన్నారు ప్రతి ఏట రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తా అని చెప్పి ఉద్యోగాల అవకాశాలు ఇవ్వకుండా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందన్నారు కేంద్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు అన్నిటిని వెంటనే భర్తీ చేయాలన్నారు రేపు జరిగే బందులో యువతీ యువకులు పాల్గొనాలన్నారు అదేవిధంగా కార్మికులు కర్షకులు ఎట్లా అయితే తమ హక్కుల కోసం ఢిల్లీలో పోరాటం నిర్వహిస్తున్నారు వారితో పాటు నిరుద్యోగులు అంతా కలసి కేంద్ర ప్రభుత్వంపై పోరాటం నిర్వహించాలన్నారు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్ద దించాలన్నారు ఈ సమావేశంలో డివైఎఫ్ఐ నాయకులు గుండాల నరేష్ శ్రీనివాస చారి పాలాది కార్తీక్ కార్లపూడి రాము మహేష్ పి నరేష్ తదితరులు పాల్గొన్నారు



## కూరెళ్ళలో ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు ముగింపు సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన వైస్ ఎంపీపీ బాషబోయిన పద్మ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 15 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం )మండలం కూరెళ్ళ గ్రామంలో గురువారం రోజున ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు ముగింపు సందర్భంగా గ్రామసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన వైస్ ఎంపీపీ భాషబోయిన పద్మ పాపయ్య యాదవ్. ఆమె కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కూరెళ్ళ గ్రామాన్ని పరిశుభ్రంగా మరియు పచ్చదనంతో ఉంచినందుకుగాను గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానించడం జరిగింది. అనంతరం గ్రామ ప్రజలకు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైస్ ఎంపీపీ పద్మ పాపయ్య యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పంచాయతీ ప్రత్యేక పాలన అధికారి పశువైద్యాధికారి డా,,సంతోష్ అధ్యక్షత వహించగా పంచాయతీ కార్యదర్శి గుర్రం వినోద్ నేత, ఉపాధి హామీ ఏఫ్ఏ సూదగాని యాదమ్మ శ్రీహరి గౌడ్, వివికేలు,అంగన్వాడీ టీచర్లు, ఆశకార్యకర్తలు,గ్రామ పంచాయతీ సిబ్బంది,ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సోమశేఖర్ రెడ్డి

కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి15:కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా పనగట్ల చక్రపాణిగౌడ్,కోశాధికారిగా చిత్తుల కిషోర్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సీనియర్ సిటిజన్ కమిటీ కన్వీనర్ గా చల్లా వీరేశం ను ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులకు, కోశాధికారులకు సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి,పండాల శివకుమార్ గౌడ్,చల్లా వీరేశము లను శాలువాతో సత్కరించి అభినందించారు.ఈకార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు,గ్రామ ప్రముఖుల తదితరులు పాల్గొన్నారు.



# కొంపెల్లి సిద్ధ కన్వెన్షన్ లో నూతన వధువరులను ఆశీర్వదించిన జడ్పీ చైర్మన్ మరియు మాజీ మంత్రి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 15 : కొంపెల్లి సిద్ధ కన్వెన్షన్స్ లో భువనగిరి వాస్తవ్యులు డాక్టర్ పద్మజ దివాకర్ రెడ్డి కుమారుడి వివాహ విందుకి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , మాజీ మంత్రివర్యులు ఎలిమినేటి ఉమా మాధవ రెడ్డి .



## నూతనంగా ట్రాన్స్ఫర్ఏర్పాటు

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 15.జగిత్యాల జిల్లా కోరుట్ల 15వ వార్డ్ హాజీపూరలో ఓల్టేజ్ కరెంటు తో ఇబ్బందిగా ఉన్న ప్రాంతం లో ప్రజల కోరిక మేరకు నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించిన వార్డ్ కౌన్సిలర్ ఆడెపు కమలమధు పాల్గొన్న విద్యుత్ అధికారులు డి ఈ తిరుపతి, ఏ డి ఆంజనేయ రావు, ఏ ఈ శ్యాం, తదితరులు పాల్గొన్నారు.